AP POSTAL H/RMY/101/2018-20

తెలుగు దినపత్రిక

# కోస్తా ఎన్‌కౌంటర్

సంపుటి : 3 సంచిక : 234 | మంగళవారం, ఫిబ్రవరి 5, 2019 | Contact : 8919754345 | costaencounter@gmail.com Costaencounterofficial | పేజీలు : 4 | వెల : 3/-

Published from Rajamahendravaram, Circulated in East, West Godavari, Vijayawada, Guntur, Visakhapatnam & Srikakulam

అగ్రశ్రేణి దినపత్రికలకు పోటీగా.. జర్నలిజంలో విలువలకు పెద్దపీట వేస్తూ ముందుకు సాగుతున్న కోస్తాఎన్‌కౌంటర్ దినపత్రికను పాఠకులకు మరింత చేరువ చేసేందుకు ఈ మా ప్రయత్నం. కింద పేర్కొన్న విధంగా ఈ పేపర్‌ను గూగుల్లోకి వెళ్ళి ఎవరైనా సరే చక్కగా చదువుకోవచ్చు.

www.costaencounter.com




# వంతాడ గనుల్లో.. మెకనాస్ గోల్డ్

దోచుకున్న వాడికి దోచుకున్నంత మహదేవా.. అన్నట్లు గనుల ఘనులు దోచేస్తున్నారు. వంతాడలో వన్‌సైడ్ మ్యాచ్ ఆడుతున్నారు. 20-20ల మాదిరిగా అత్యంత వేగంగా లాటరైట్‌ను.. రైట్‌రైట్ అంటూ సరిహద్దులు దాటించేస్తున్నారు. ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతూ.. మైనింగ్ నోట్ల కట్టల మత్తులో ముంచుతూ.. ఇతర ప్రభుత్వ శాఖలకు కరెన్సీ వాసన చూపిస్తూ భారీ అక్రమాలకు బరితెగించేసారు. ఇప్పుడు వీటికి ఐటి దాడులతో ముకుతాడు పడింది. వంతాడ గనుల్లో.. మెకనాస్ గోల్డ్ సినిమా చూపిస్తున్న ఘనులపై ప్రత్యేక కథనం.




- కొండల్లో యధేచ్ఛగా దోపిడీ పర్వం
- లాటరైట్ తవ్వకాల్లో భారీగా అక్రమాలు?
- ఆంధ్రు మినరల్స్ కంపెనీపై ఐటి దాడులు
- మామూళ్ళ మత్తులో మైనింగ్ అధికారులు
- ప్రభుత్వ ఆదాయానికి భారీగా గండి




**కోస్తాఎన్‌కౌంటర్ ప్రత్యేక ప్రతినిధి, రాజమహేంద్రవరం :** ఆంధ్రప్రదేశ్‌లో గనులను దోచేసే ఘరాణా ఘనులు చాలా మందే ఉన్నారు. అప్పట్లో ఓబులాపురం గనుల దోపిడీ ప్రహసనంలో గాలి జనార్ధనరెడ్డి పేరు దేశవ్యాప్తంగా మారు మోగింది. సిబిఐ రంగంలోకి దిగి.. గనుల మాఫియా ఆగడాలకు అడ్డుకట్ట వేసే దిశగా కొరడా ఝులిపించింది. మళ్ళీ ఆస్థాయిలో గనుల్లో దోపిడీల పర్వం పెద్దగా చర్చనీయాంశం కాలేదు. తాజాగా తూర్పు గోదావరి జిల్లా ప్రత్తిపాడులో లాటరైట్ గనులను అత్యంత లాఘవంగా తవ్వేస్తూ.. భారీగా అక్రమాలకు పాల్పడుతున్నారన్న అభియోగాలపై వంతాడ గనుల్లో ఐటి అధికారులు దాడులకు తెర లేపారు. ఎంతో కాలంగా వంతాడ మాఫియాపై మీడియాలో కథనాలు వచ్చినా..ఎన్నో ఉద్యమాలు జరిగినా ప్రభుత్వం మాత్రం ధృతరాష్ట్ర పాత్రనే పోషించింది. కళ్ళముందు అరణ్యంలోని కొండలను తొలిచేస్తున్నా మైనింగ్ అధికారులు గానీ..ఇటు రెవెన్యూ యంత్రాంగం కానీ నోరుమెదపలేదు. ఏళ్ళ తరబడి ఇష్టారాజ్యంగా గనులను తవ్వేస్తూ.. ప్రభుత్వ ఆదాయానికి, పర్యావరణానికి తీరని నష్టం కలిగిస్తున్నా వీరంతా సొంత జేబు లాభం చూసుకున్నారే తప్ప నీతి, నిజాయితీలతో విధి నిర్వహణకు ముందుకు సాగలేదు. వాస్తవానికి ఏ ప్రభుత్వం అధికారంలో ఉంటే ఆ ప్రభుత్వంలోని పాలకులు, ప్రజా ప్రతినిధులు, - మిగతా 2లో..

## సీబీఐ డైరెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించిన శుక్లా



**ఢిల్లీ:** కేంద్ర దర్యాప్తు సంస్థ(సీబీఐ) నూతన డైరెక్టర్‌గా రిషి కుమార్ శుక్లా సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఆలోక్ వర్మను తప్పిస్తూ ప్రధాని నరేంద్రమోదీ నేతృత్వంలోని అత్యున్నత స్థాయి కమిటీ నిర్ణయం తీసుకున్న తర్వాత శుక్లాను నూతన డైరెక్టర్‌గా నియమిస్తూ ఇటీవల ఉత్తర్వులు జారీ చేసిన విషయం తెలిసిందే. అవినీతి ఆరోపణలపై సీబీఐ డైరెక్టర్‌గా ఆలోక్ వర్మను తప్పించారు. ఆయన స్థానంలో తాత్కాలిక డైరెక్టర్‌గా ఎం.నాగేశ్వరరావును నియమించారు. నూతన డైరెక్టర్‌ను నియమించేందుకు ఇటీవల సమావేశమైన మోదీ నేతృత్వంలోనే కమిటీ శుక్లాను ఎంపిక చేస్తూ ఆదేశాలు జారీ చేసింది. 1983 ఐపీఎస్ బ్యాచ్‌కు చెందిన అధికారి శుక్లా - మిగతా 2లో..

## సైకో పార్టీగా.. వైసిపి



**కోస్తాఎన్‌కౌంటర్, అమరావతి :** భాజపాయేతర పక్షాలు ఈవీఎంలపై ఇవాళ ఈసీకి ఫిర్యాదు చేయాలని ముందుగా నిర్ణయించాయని.. ఇది తెలిసి వైకాపా అధినేత జగన్ హడావుడిగా దిల్లీ వెళ్ళారని ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు విమర్శించారు. మోదీ కనుసన్నల్లో జగన్ ఈసీని కలిసి ఏదో ఫిర్యాదు అని నాటకమాడుతున్నారని దుయ్యబట్టారు. వైకాపా సైకో పార్టీగా మారిందని మండిపడ్డారు. వచ్చే పరిశ్రమలను అడ్డుకుంటూ.. పెట్టుబడులు రాకుండా కుట్రలు చేస్తున్నారని జగన్‌పై ఆగ్రహం వ్యక్తంచేశారు. ప్రజలు కష్టాల్లో ఉండాలన్నదే సైకో వైకాపా ధోరణి అని విమర్శించారు. పింఛన్ల సభలు, 'పసుపు-కుంకుమ' కార్యక్రమాలను భగ్నం చేయడం జగన్ శాడిజానికి నిదర్శనమని వ్యాఖ్యానించారు.



## ఏపీలో లక్షల్లో నకిలీ ఓట్లు

- ▼ 20 లక్షల ఓట్లు తెలంగాణ, ఏపీలో డబుల్ నమోదు
- ▼ రకరకాల సర్వేల పేరుతో ఓట్ల తొలగింపు
- ▼ 4 లక్షల మంది వైఎస్సార్‌సీపీ సానుభూతిపరుల ఓట్లు తొలగించారు
- ▼ ప్రజాస్వామ్యాన్ని దారుణంగా ధిక్కరిస్తున్న చంద్రబాబు ప్రభుత్వం
- ▼ నకిలీ ఓట్లు, టీడీపీ అక్రమాలపై వైఎస్ జగన్ ఈసీకి ఫిర్యాదు

**ఢిల్లీ :** ఆంధ్రప్రదేశ్‌లో లక్షల్లో నకిలీ ఓట్లను సృష్టించారని, ప్రస్తుతం 59.18 లక్షల నకిలీ ఓట్లు ఉన్నాయని ప్రతిపక్షనేత, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి తెలిపారు. మరోవైపు రకరకాల సర్వేల పేరుతో వైఎస్సార్‌సీపీ సానుభూతిపరుల ఓట్లను తొలగిస్తున్నారని, ఎన్నికలు సజావుగా జరగాలంటే డీజీపీ ఠాకుర్, ఇంటెలిజెన్స్ ఐజీ వెంకటేశ్వర రావు, డీఐజీ ఘట్టమనేని శ్రీనివాస్ రావులను వెంటనే బదిలీ చేయాలని ఆయన కేంద్ర ఎన్నికల సంఘాన్ని కోరారు. సోమవారం వైఎస్ జగన్ బృందం ఢిల్లీలో కేంద్ర ఎన్నికల ప్రధానాధికారి (సీఈసీ) సునీల్ అరోరాను కలిసి - మిగతా 2లో..

## సర్కార్ పాఠశాలలకు రక్షణ కరవు



**కోస్తా ఎన్ కౌంటర్, జంగారెడ్డిగూడెం రూరల్ :** ప్రభుత్వం ఎన్ని నిధులు కేటాయిస్తున్న ప్రభుత్వ పాఠశాలలో ఇంకా సమస్యలు వెంటాడుతున్నాయి మండలంలోని పలు ప్రభుత్వ పాఠశాలలకు ప్రహరీలు లేకపోవడంతో రక్షణ కరువయ్యింది దీంతో కొన్ని చోట్ల పాఠశాలల్లో అసంఘిక కార్యకలాపాలకు అడ్డాగా మారాయి ఇప్పటికే పాఠశాలల్లో రక్షణ లేదని వాచ్ మెన్ పోస్టు మజూరు కావడం లేదని మొర పెడుతున్నప్పటికీ పట్టించుకోవడం లేదు కొన్నిచోట్ల నిధులు మంజూరైనా పనులు చేపట్టలేదు విద్యారంగంలో జంగారెడ్డిగూడెం మండలం ఇప్పటికే వెనుకబడి ఉంది మండలంలో ఒక్క లక్కవరం గ్రామంలోని - మిగతా 2లో..


## పడకేసిన పారిశుద్ధ్యం

దోమలు స్వైరవిహారం | పట్టించుకోని అధికారులు



**కోస్తాఎన్‌కౌంటర్, పోలవరం :** బహుళార్ధసాధక ప్రాజెక్టు తో దేశ వ్యాప్తంగా పేరుగాంచిన పోలవరంలో ప్రజా సమస్యలు ఎక్కడ వేసిన గోగళి అక్కడే అన్న చందంగా మారాయి. మండలంలోని జగన్నాధపేట బెస్తవిధి కృష్ణారావుపేట బంగారమ్మపేట నూతనగూడెం ప్రాంతాల్లో దోమలు విజృంభిస్తున్నాయి సదరు బస్తీల్లో కాలనీల్లో ఎక్కడ చూసినా చెత్త చెదారం దర్శనం ఇస్తుండడం ఇబ్బడిముబ్బడిగా పెరిగిపోతున్న దోమలు నివారించేందుకు - మిగతా 2లో..

## జీతాలతో సర్కారీ చెలగాటం




- వైద్య విధాన పరిషత్‌లో రెండు నెలలుగా జీతాలు నిల్
- రెగ్యులర్ ఉద్యోగులతో పాటు కాంట్రాక్టు ఉద్యోగులకూ కష్టాలు
- ప్రభుత్వంపై పెరుగుతున్న అసహనం
- ఇతర విభాగాల ఉద్యోగులకు తప్పని వేతన తిప్పలు

**కోస్తా ఎన్‌కౌంటర్, రాజమహేంద్రవరం క్రైం :** ఆంధ్రప్రదేశ్‌లో ఎన్నికలు సమీపిస్తున్న కొద్దీ ప్రభుత్వ పనితీరు వింత పోకడల్లో కొట్టుకుని పోతోంది. రాబోయే ఎన్నికలలో విజయం కోసం ఇప్పటి నుంచే ముఖ్యమంత్రి చంద్రబాబు వరాల జల్లులు కురిపిస్తుంటే ఇక్కడ పరిపాలన దిగ్విజయంగా సాగుతుందని అంతా భావిస్తున్నారు. కానీ కొన్ని వర్గాల్లో మాత్రం అసంతృప్తి పెరుగుతోంది. ముఖ్యంగా ప్రభుత్వ యంత్రాంగానికి సకాలంలో జీతాలు చెల్లించలేకపోవడంతో ఉద్యోగులు, సిబ్బందిలో అసంతృప్తి వ్యక్తమవుతోంది. రాజమండ్రి ప్రభుత్వ ఆసుపత్రిలో పని చేస్తున్న వైద్యవిధాన పరిషత్ ఉద్యోగులకు గడిచిన రెండు నెలలుగా జీతాలు చెల్లించకపోవడంతో వారు రగిలిపోతున్నారు. ఇక్కడ పని చేసే రెగ్యులర్ ఉద్యోగులతో పాటు ఔట్ సోర్సింగ్, కాంట్రాక్టు ఉద్యోగులకు ఇప్పటి వరకు జీతాలు చెల్లించలేదు. దీంతో వారంతా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అసలే కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్ ఉద్యోగులకు అంతంత మాత్రం జీతాలు. వీరికి కూడా సక్రమంగా వాటిని చెల్లించకపోవడంతో వారంతా కష్టాలు పడుతున్నట్లు తెలుస్తోంది. ఇటీవల ఆంధ్రప్రదేశ్ వైద్య విధాన పరిషత్ ఎంప్లాయిస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాలు నిర్వహించారు. జీతాల కోసం గళమెత్తారు. వైద్య విధాన పరిషత్‌లో పని చేస్తున్న ఉద్యోగులను జీవో నెం. 48 ప్రకారం రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులుగా పరిగణించాలని, ప్రభుత్వ ఉద్యోగులకు వర్తించే నియమావళి ప్రకారం అన్ని సౌకర్యాలు కల్పించాలని అసోసియేషన్ - మిగతా 2లో..



## ప్రజా సంక్షేమానికి పెద్ద పీట



**కోస్తా ఎన్ కౌంటర్, కరప :** మండల పరిధిలోని ఉప్పలంక, గురజానాపల్లి, నడకుదురు, పెనుగుదురు, పాతర్లగడ్డ, కొంగోడు, గొర్రిపూడి గ్రామాల్లో సోమవారం నిర్వహించిన 'పసుపు- కుంకుమ', రెట్టింపు పింఛన్ల పంపిణీ కార్యక్రమం పండుగను తలపించింది. ముఖ్య అతిథులుగా హాజరైన కాకినాడ రూరల్ ఎమ్మెల్యే పిల్లి అనంతలక్ష్మిసత్తిబాబు దంపతులకు నాయకులు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్రం రెవెన్యూ లోటులో ఉన్నా ప్రభుత్వం ప్రజా సంక్షేమానికి పెద్దపీట వేస్తోందన్నారు. 2014లో రూ.200గా ఉన్న పింఛను మొత్తాన్ని అయిదు రెట్లు పెంచారని... ఇప్పుడు అదే పది రెట్లు పెంచారని తెలిపారు. దేశంలో ఎక్కడా అమలు కాని విధంగా రాష్ట్రంలో 12 రకాల పింఛన్లు పంపిణీ చేస్తున్నారని వివరించారు. 'పసుపు - కుంకుమ' ద్వారా ఒక్కొక్కరికీ రూ.పది వేలు చొప్పున అందజేస్తున్నట్లు వివరించారు. సభకు అయిదు వేల మందికి పైగా లబ్ధిదారులు హాజరయ్యారు. వారందరికీ భోజనాలు ఏర్పాటు చేశారు. అనంతరం పింఛనుదారులకు రెట్టింపు నగదు, డ్వాక్రా మహిళలకు రెండో విడత 'పసుపు - కుంకుమ' చెక్కులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కాకినాడ రూరల్ ప్రత్యేక అధికారి జ్యోతి, మండల ప్రత్యేక అధికారి సత్యనారాయణ రావు, ఎండిఓ కామశాస్త్రి, తహసిల్దార్ శ్రీదేవి, సేవా మిత్రా ఏరియా కోఆర్డినేటర్ డిహెచ్ వి సాంబశివరావు, మండల పార్టీ అధ్యక్షుడు దేవు వెంకన్న, మాజీ సర్పంచులు పంపన కన్నారావు, యాసలపు దుర్గాప్రసాద్, వింత అప్పారావు, పులపకూర కుంతీ భవాని అప్పారావు, నాయకులు కోటగిరి మహేంద్ర బాబు, చుండ్రు వెంకన్న రాయ్ చౌదరి, చీపురుపల్లి జయేంద్ర బాబు, గట్టి రవి, మామిడాల వెంకటేష్, బండారు పెద్ద రాంబాబు, నాగం బాబులు, ఓలేటి సూర్యనారాయణ, అట్ల గోవింద్, పులపకూర శుభమహేష్, గండి వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## అభినందన సత్కారం



**కోస్తా ఎన్ కౌంటర్, జంగారెడ్డిగూడెం టౌన్ :** ఏపీ డబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర నూతన కార్యవర్గంలో జంగారెడ్డిగూడెం ఆంధ్ర ప్రగతి చీఫ్ ఎడిటర్ కే శంకర్రావు రాష్ట్ర కార్యదర్శిగా ఎన్నికైన సందర్భంగా జంగారెడ్డిగూడెం ప్రియదర్శిని కాలేజీ లో సోమవారం నాడు అభినందన సభ ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన డి.ఎస్.పి పూలమాలలతో దుశ్శాలువతో సన్మానించి అభినందించారు ఈ సందర్భంగా డిఎస్పి మాట్లాడుతూ విలేకరి వృత్తికి వన్నె తెచ్చిన వ్యక్తి కే శంకర్ రావు అని కొనియాడారు. వృత్తిపట్ల నిబద్ధత, అంకిత భావంధ్యేయంగా మహోన్నత వ్యక్తి శంకర్రావు అన్నారు. జిల్లాలో విలేకరులకు ఎన్నో సేవలు అందించారని, ఏపీడబ్ల్యూజేఎఫ్ ను అభివృద్ధి పథంలో నడిపించారని, ఇప్పుడు రాష్ట్ర స్థాయిలో కార్యదర్శిగా ఎన్నిక కావడం విలేకరుల అదృష్టంగా భావించారు. రానున్న కాలంలో ఏపీడబ్ల్యూజేఎఫ్ నాయకునిగా మరింత ఎత్తుకు ఎదగాలని కోరారు. ఈ సందర్భంగా శంకర్ రావు మాట్లాడుతూ రాష్ట్రంలో విలేఖరుల పడుతున్న సమస్యలు క్షుణ్ణంగా పెరిగిన వాడిగా పూర్తిస్థాయిలో సమస్యలు పరిష్కరించేందుకు అహర్నిశలు కృషి చేస్తానని అన్నారు. రాష్ట్ర కార్యదర్శిగా. ఎన్నిక అవడానికి సహాయ సహకారాలందించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు ఆయన తెలిపారు తనపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయను అన్నారు. ఏపీడబ్ల్యూజేఎఫ్ సంక్షేమమ ధ్యేయంగా పని చేస్తానన్నారు. కార్యక్రమంలో డబ్ల్యూ ఎఫ్ సంఘ కార్య సభ్యులు, జంగారెడ్డిగూడెం డివిజన్ స్థాయి విలేకరులు తదితరులు పాల్గొన్నారు.

### కోస్తా ఎన్ కౌంటర్ క్యాలెండర్ ఆవిష్కరణ




అనంతరం అభినందన సత్కారం కార్యక్రమంలో ప్రియదర్శిని కాలేజీ ప్రిన్సిపాల్ విద్యావేత్త అలుగు ఆనంద శేఖర్ ఆంధ్ర ప్రగతి ఎడిటర్ రాష్ట్ర ఏపీ డబ్ల్యు జే యాప్ కార్యదర్శి చేతుల మీదుగా కోస్తా ఎన్ కౌంటర్ క్యాలెండర్ను ఆవిష్కరించారు ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్టులు పత్రిక విలేఖరులు ఎలక్ట్రానిక్ మీడియా విలేకరులు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## శాలివాహన కుమ్మరులకు చేయూత నివ్వండి




**కోస్తా ఎన్‌కౌంటర్, వేలేరు పాడు :** కనుమరుగు అవుతున్నాయి చేతి వృత్తులను ఆదుకోవలసిన ప్రభుత్వం, మట్టికుండలు తయారుచేసే శాలివాహన కుమ్మరి సంఘాన్ని ఆదుకోవాలని ఆ సంఘము మండల అధ్యక్షుడు బడిశ రాము సోమవారం ఓ ప్రకటనలో డిమాండ్ చేశారు. మండు వేసవిలో దాహార్తి తీర్చాలి కుండ నీళ్ళు కావాలి,చక్కని చేప పులుసు తినాలి అంటే మట్టి పాత్ర లో వండితే ఎంతో రుచిగా ఉంటుంది.ఆఖరికి దహన సంస్కారానికి కుండ తప్పని సరి,అటువంటి పరిస్థితి నుంచి ప్లాస్టిక్ భూతం మహమ్మారిలా వ్యాపిస్తుంది అని చేతి వస్తువుల స్థానంలో ప్లాస్టిక్ వస్తువుల కే పరిమితమయ్యే పరిస్థితి నెలకొందన్నారు.కుండలు తయారుచేసే కుమ్మరులను ప్రభుత్వం చిన్న చూపు చూస్తుందని ఆరోపించారు.ప్రభుత్వం ఇకనైనా కుమ్మరుల కు చేయూతనిచ్చి ప్రోత్సాహించే విధంగా బ్యాంకు రుణం మంజూరు చేయాలని కోరారు.50 సంవత్సరాలు నిండిన వారికి 3000 వేల రూపాయలు ఫింక్షన్ ఇచ్చి ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో శాలివాహన కుమ్మరి సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## పట్టభద్రుల ఓటర్లు నమోదు కాని అప్లికేషన్లు పునఃపరిశీలన చేయాలి



**కోస్తాఎన్‌కౌంటర్, సామర్లకోట :** తూర్పుగోదావరి జిల్లా పట్టభద్రుల నియోజక వర్గం సామర్లకోట పట్టణంలో ఓటరుగా నమోదు కాని ఓటరు అప్లికేషన్లు పున: పరిశీలన చేయాలని సామర్లకోట మండల తాహశీల్దార్ ఎల్ శివకుమార్ గ్రామ రెవిన్యూ అధికారులను ఆదేశించారు. సోమవారం స్థానిక తాహశీల్దార్ కార్యాలయంలో మండలంలో గ్రామ రెవిన్యూ అధికారులకు పట్టభద్రుల తిరస్కరణ ఓటర్లపై ప్రత్యేక సదస్సును నిర్వహించారు. 873 ధరఖాస్తులు తిరస్కరణ చేసినందున విఆర్వోలు ఓటరు అభ్యర్థుల ఇంటికి వెళ్లి తగిన వివరాలతో ఎంఎల్‌సి ఓటరుగా నమోదు చేయడానికి తగిన చర్యలు తీసుకోవాలని చెప్పారు. ఈ సందర్భంగా తాహశీల్దార్ ఎల్. శివ కుమార్ మాట్లాడుతూ సామర్లకోట మండలంలో 3554 మంది ధరఖాస్తు చేసుకోగా 2681 ధరఖాస్తులు ఆమోదం పొందాయని, 873 ధరఖాస్తులు తిరస్కరించబడినాయని అన్నారు. సంబంధిత గ్రామంలో, పట్టణంలో నివాసం లేకపోవుట 231, ప్రభుత్వ వైద్యులు ధృవీకరించిన డిగ్రీ ఉత్తీర్ణత సర్టిఫికేట్లు 284, ఎలక్షన్ కమిషన్ కున్ని కాలేజీలు ఎంపికచేసినందు వాటిలో అభ్యర్థులు లేకపోవడం వలన 77, రెండుకు మించి ధరఖాస్తులు చేసుకోవడం 249, 31.10.2015 తర్వాత డిగ్రీ ఉత్తీర్ణత పొందిన 32 ధరఖాస్తులు తిరస్కరించినట్లు చెప్పారు. తిరస్కరించిన సంబంధించిన వివరాలను గ్రామ రెవిన్యూ అధికారులను తాహశీల్దార్, మున్సిపల్ కమిషనర్‌ను అడిగి తెలుసుకోవాలని అన్నారు. అభ్యర్థులు తగిన అభ్యంతరాలు ది 7.02.2019 వ తేదిలోగా తెలియ జేయాలని అన్నారు. 10.02.2019వ తేది వరకు పట్టభద్రుల ఓటరు నమోదు చేసుకునుటకు అవకాశం వుందని తాహశీల్దార్ చెప్పారు.



సోమవారం ఎటపాక మండలం గుండాల, గన్నవరం, మారుమూరు, కిష్టవరం, కన్నాయిగూడెం పంచాయితీలో డ్వాక్రా మహిళలకు పసుపు కుంకుమ చెక్కులు అందిస్తున్న టిడిపి నాయకులు (కోస్తాఎన్‌కౌంటర్, ఎటపాక)

మొదటిపేజీ తరువాయి

# వంతాడ గనుల్లో.. మెకనాస్ గోల్డ్

స్థానిక నాయకులకు నజరానాలు అందిస్తూ..తమ కార్యకలాపాలకు ఏవిధమైన ఆటంకాలు లేకుండా చేసుకోవడం ఇక్కడ మైనింగ్ నిర్వహిస్తున్న కంపెనీలకు వెన్నతో పెట్టిన విద్య. గతంలో మహేశ్వరి మినరల్స్.. ఇప్పుడు ఆంధ్రా మినరల్స్ కంపెనీలు వంతాడలోని సుమారు 200 ఎకరాలలో మైనింగ్ నిర్వహిస్తున్నాయి. గత దశాబ్ధ కాలానికి పైగా ఈ ప్రాంతంలో జరుగుతున్న మైనింగ్‌పై తీవ్ర స్థాయిలో ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. 2004 నుంచి ఇక్కడ మైనింగ్ ప్రారంభమైంది. సుమారు 200 ఎకరాలను లీజుకు తీసుకున్నట్లు కాగితాలలో అధికారికంగా కనిపిస్తున్నప్పటికీ..హద్దులు దాటి విచ్చలవిడిగా అడవులలో కొండలను మాయం చేసి దోచేసుకున్నారన్న ఆరోపణలున్నాయి. వీటిపై సమగ్రంగా విచారణ చేసిన అధికారులు లేరు..చర్యలు తీసుకున్న యంత్రాంగము లేదు. గతంలో మైనింగ్, విజిలెన్స్ వంటి ప్రభుత్వ శాఖల అధికారులు దాడులు చేసినప్పటికీ..ఈ దాడుల ఫలితాలు, చర్యలు వంతాడ కొండలను దాటి బాహ్య ప్రపంచం వద్దకు చేరలేదు. అంటే ఏ స్థాయిలో ఇక్కడ దోపిడీ సాగుతోందో స్పష్టం అవుతుంది. తాజాగా ఆదాయపు పన్ను శాఖ అధికారులు గత రెండు రోజులుగా ఇక్కడ తనికీలు నిర్వహించడం..ఆంధ్రా మైనింగ్స్‌కు సంబంధించి కీలక డాక్యుమెంట్లు, రికార్డులు స్వాధీనం చేసుకోవడం గమనార్హం. ఈ సంస్థ అక్రమాల పర్వంపైనే కాదు విచ్చలవిడిగా కొండల్లో తవ్వకాలు జరిపి ఖనిజాలను భారీ లారీలలో రవాణా చేస్తున్న వైనంపైనా ఆయా ప్రాంతాల్లో తీవ్ర స్థాయిలో ఆందోళన వ్యక్తమవుతోంది. ఎన్నో సార్లు ఈ మైనింగ్ లారీల కిందపడి చాలా మంది మృత్యువాత పడ్డారు. ఎందరో క్షతగాత్రులుగా మిగిలారు. కృష్ణం వందే జగద్గురుం సినిమాలో చూపినట్లుగా వంతాడలో మైనింగ్.. మరో ఓబులాపురం గనుల మాఫియాను తలపించేలా సాగుతోందంటే అతిశయోక్తి కాదు. ఐటి అధికారుల దాడులలో ప్రస్తుతం అక్కడ మైనింగ్ నిర్వహిస్తున్న ఆంధ్రా మినరల్స్ కంపెనీకి సంబంధించి టర్నోవర్, ఐటి రిటర్న్లు వంటి వాటితోపాటు ఏళ్ళ తరబడి ఏ మేరకు గనుల్లో తవ్వకాలు సాగించారు?ఎంత మేరకు బయటకు రవాణా చేసారు? అన్న విషయాలపై ఆరా తీస్తున్నారు.

### దోచిందెంత.. దాచిందెంత?

వంతాడ పరిసర ప్రాంతాల్లో లాటరైట్ కొండలు..కరెన్సీ బండిల్స్‌ను మరిపించేలా కనిపిస్తాయి. ఇక్కడ లాటరైట్ తవ్వకాలకు 2004లో అనుమతులు మంజూరు చేసారు. అయితే అప్పటి నుంచి వంతాడ గనులపై తీవ్ర స్థాయిలో అవినీతి ఆరోపణలు అక్రమాల వ్యవహారాలపై విమర్శలు వెల్లువెత్తుతూనే ఉన్నాయి. ఒకానొక సమయంలో ప్రతిపక్షాలు ఉద్యమాలు నిర్వహించిన ఘటనలున్నాయి. అయినప్పటికీ ఇక్కడ మాఫియాకు అడ్డుకట్ట పడలేదు. కొందరు ప్రజాప్రతినిధులతోపాటు నాయకులకు భారీగా వాటాలు అందుతుండడంతో నోరుమెదపడం లేదని బహిరంగంగానే ప్రజలు మాట్లాడుకోవడం జరుగుతోంది. జిల్లాలో ఇసుక మాఫియా ఏ స్థాయిలో జరుగుతోందో అదే స్థాయిలో ఈ మైనింగ్ మాఫియాకూడా కొనసాగుతోంది. గతంలో ప్రజాపద్దుల సంఘం ఇక్కడ విచారణలు నిర్వహించి పెద్ద ఎత్తున అక్రమాలు జరిగినట్లు తేల్చింది. గనుల్లో వచ్చే ఆదాయానికి వారు లెక్కల్లో చూపుతున్న ఆదాయానికి పొంతన లేకుండా ఉందన్న విషయాన్ని బయట పెట్టింది. అసలు లీజు ఎన్ని ఎకరాలకు తీసుకున్నారు?వాటి హద్దులేమిటి? ఏఏ ప్రాంతాలకు ఈలీజుకు సంబంధించి లాటరైట్‌ను రవాణా చేయవచ్చు?ఎంత మేరకు తవ్వకాలకు తవ్వకాలకు అనుమతులున్నాయి? అసలు ఇక్కడ ఏ గనులు తవ్వడానికి అనుమతులు తీసుకున్నారు? తదితర విషయాలు నిగ్గు తేలాల్సి ఉంది. వంతాడలో గతంలో జరిగిన ఉద్యమాలు, ప్రజల ఆందోళనల నేపథ్యంలో మూడేళ్ళ కిందట లీజులు రద్దయినట్లు తెలుస్తోంది. అప్పట్లోనే రూ. 14కోట్లు ప్రభుత్వానికి చెల్లించాలని తేల్చారు. అయితే ఈ మొత్తంలో ఎంత ప్రభుత్వానికి చెల్లించారో ఇప్పటికీ అంతు చిక్కలేదు. వంతాడ నుంచి చింతలూరు వరకు ఉన్న కొండలలో హద్దులు చెరిపేసి అక్రమంగా తవ్వకాలు జరిపారన్న ఆందోళనలు సాగినా అధికార యంత్రాంగం దృష్టి సారించలేదు. దీనిపై విచారించేందుకు ముందుకు రాకపోవడం సిగ్గు చేటు. ఇంత జరుగుతున్నా స్థానిక ప్రజాప్రతినిధులు కానీ, ప్రతిపక్ష నేతలు కానీ నోరుమెదపకపోవడం దారుణం. వంతాడ సమీపంలోని అటవీ ప్రాంతమైన గిరిజనాపురంలో ప్రస్తుతం ఆంధ్రా మినరల్స్ కంపెనీ లీజు పొందింది. ఇక్కడ లాటరైట్, ఇతర తవ్వకాలను ఈ కంపెనీ సాగిస్తోంది. ఈ కంపెనీపై తీవ్రస్థాయిలో ఆరోపణలొచ్చినా ఇంత కాలం ఒక్క ప్రభుత్వ శాఖగానీ, మైనింగ్ శాఖగానీ దృష్టి సారించి అక్రమాలకు అడ్డుకట్ట వేయకపోవడం దోచుకున్న దానిలో వాటాలు పంచుకోవడమేనని ప్రజలు అభిప్రాయ పడుతున్నారు.

### ఇప్పటికైనా.. విచారణ జరిగేనా?

వాస్తవానికి ఆంధ్రా మినరల్స్ సహా వంతాడ ప్రాంతంలో గతంలో మైనింగ్ తవ్వకాలు జరిపిన కంపెనీలపై ఇప్పటివరకు బలమైన చర్యలు తీసుకున్న దాఖలాలు లేవనే చెప్పాలి. మైనింగ్, రెవెన్యూ యంత్రాంగాలు, స్థానిక నాయకత్వాలు అందరూ ఆయా మైనింగ్ కంపెనీలకు తొత్తులుగా మారి సొమ్ములు వెనకేసుకున్నారన్న వాదన ఉన్నప్పటికీ ప్రభుత్వం మౌనవ్రతాన్నే పాటిస్తూ వచ్చింది. తాజాగా ఐటి దాడులతోనైనా డొంక కదులుతుందా? అక్రమాలపై విచారణ జరుగుతుందా? వాస్తవాలు ఈ లోకానికి తెలుస్తాయా? అన్న విషయాలు ఇప్పుడు తేలాల్సి ఉంది. మరి ఏం జరుగుతుందో వేచి చూడాలి.

# ఏపీలో లక్షల్లో నకిలీ ఓట్లు

అధికార తెలుగుదేశం పార్టీ ఓటర్ల జాబితాలో అవకతవకలకు పాల్పడుతుండడం, అధికార యంత్రాంగాన్ని, పోలీసు వ్యవస్థను దుర్వినియోగం చేస్తున్న తీరుపై ఆధారాలతో సహా ఫిర్యాదు చేసింది. అనంతరం వైఎస్ జగన్ మీడియాతో మాట్లాడుతూ.. 'రాష్ట్రంలో చంద్రబాబు ప్రభుత్వం ప్రజాస్వామ్యాన్ని ఎంత దారుణంగా ధిక్కరిస్తుందో ఈసీ దృష్టికి తీసుకెళ్లాం. ఎన్నికల ప్రక్రియను ఓ ప్రహసనంగా మార్చారు. ఓటర్ల లిస్టును ఎలా తారుమారు చేస్తున్నారో ఈసీకి వివరించాం. సెప్టెంబర్ 2018 నాటికి 52 లక్షల 67వేల నకిలీ ఓట్లు చేర్చారు. ప్రస్తుతం నకిలీ ఓట్ల సంఖ్య 59.18 లక్షలకు చేరింది. మొత్తం 3 కోట్ల 69 లక్షల ఓట్లలో 59 లక్షల మంది నకిలీ ఓటర్లున్నారు. దాదాపు 60 లక్షల ఓట్లలో 20 లక్షల ఓట్లు ఏపీ, తెలంగాణలో డబుల్‌గా నమోదయ్యాయి. ప్రజా సాధికార సర్వే, రియల్ టైమ్ గవర్నెన్స్ సొసైటీ (ఆర్టీజీఎస్) డేటాబేస్, పరిష్కార వేదిక, పిరియాడిక్ సర్వేల పేరుతో వివరాలు తెలుసుకుని ఓట్లను తొలగిస్తున్నారు. ఇప్పటికే 4 లక్షల వైఎస్సార్‌సీపీ సానుభూతిపరుల ఓట్లను తొలగించారు. ఈ తొలిగింపు ప్రక్రియకు ఒక యాప్‌ను కూడా క్రియేట్ చేశారు. ఆధార్ కార్డ్, ఓటర్ కార్డులను లింక్ చేస్తూ ఓట్లను తొలగిస్తున్నారు. ఈ విషయాలన్నిటినీ ఆధారాలతో సహా ఈసీ దృష్టికి తీసుకెళ్లాం. నిబంధనలకు విరుద్ధంగా టీడీపీ తన అధికారిక వెబ్‌సైట్లలో ఫొటోలతో కూడిన మొత్తం ఓటర్‌లిస్ట్‌ను ఉంచింది. రాజకీయ పార్టీలకు ఎన్నికల సంఘం ఇచ్చే అధికారిక ఓటర్ జాబితాలో కూడా ఓటర్ల ఫొటోలు ఉండవు. కానీ టీడీపీ మాత్రం అనైతికంగా ఫొటోలతో సహా ఓటరు జాబితాను వెబ్‌సైట్‌లో పెట్టి ఓటర్ల వ్యక్తిగత సమాచారానికి భంగం కలిగిస్తోంది. చంద్రబాబు నాయుడు పోలీస్ వ్యవస్థను ఎంతలా దుర్వినియోగం చేస్తున్నాడంటే.. 37 మందిలో సొంత సామాజిక వర్గానికి చెందిన 35 మందికి సీఐ నుంచి డీఎస్పీగా ప్రమోషన్లు ఇచ్చారు. ఎప్పుడూ లేని విధంగా డీఐజీ లా అండ్ ఆర్డర్ పోస్ట్ క్రియేట్ చేసి చంద్రబాబు సామాజిక వర్గానికి చెందిన ఘట్టమనేని శ్రీనివాస్ రావును నియమించారు. తన సామాజిక వర్గానికి చెందిన వ్యక్తులను కీలక పోస్టుల్లో ఉంచి ఎన్నికలకు వెళ్లాలని చంద్రబాబు చూస్తున్నారు. ఈ విషయాలన్నిటిని ఎన్నికల కమిషన్‌కు వివ రించాం. రాష్ట్రంలో ఎన్నికలు సజావుగా జరగాలంటే డీజీపీ ఠాకుర్, ఇంటెలిజెన్స్ ఐజీ వెంకటేశ్వరరావు... డీఐజీ ఘట్టమనేని శ్రీనివాస్ రావును బదిలీ చేయాలని ఈసీని కోరాం. చంద్రాబాబు నాలుగున్నరేళ్ల పాలన అవినీతిని కూడా వివరించాం. ఇలా పోగు చేసిన రూ.4వేల కోట్లుకు పైగా డబ్బును ఇప్పటికే నియోజకవర్గాలకు చేర్చారు. ఆ డబ్బు ను పోలీసుల ద్వారానే పంచాలని చూస్తున్నారు. మేం చేసిన ఈ ఆరోపణలన్నింటి ఆధారాలను ఈసీకి సమర్పించాం. ఇదే విషయంపై కేంద్రహోంశాఖకు, రాష్ట్ర గవర్నర్‌కు కూడా ఫిర్యాదు చేస్తాం. ప్రజాస్వామ్య పద్ధతిలో మేం చంద్రబాబు అవినీతిపై పోరాటం చేస్తున్నాం.

### ట్యాంపరింగ్‌తోనే గెలిచారా?

ఈవీఎంలతో ఏదో జరిగిపోతుందని చంద్రబాబు ఇప్పుడు గగ్గోలు పెడుతున్నారు. ఒక్కటే అడుగుతున్నా.. ఇదే చంద్రబాబు 2014 ఎన్నికల్లో కేవలం 1 శాతం ఓట్లతో మాపై గెలిచాడు. అప్పుడు కూడా ఈవీఎంలు ట్యాంపర్ జరిగాయా? మేం అలా అనుకోవాలా? మొన్న నాలుగు రాష్ట్రాల్లో జరిగిన ఎన్నికల్లో కూడా మూడింట్లో బీజేపీ ఓడిపోయింది. నిజంగా ట్యాంపరింగ్ అవకాశం ఉంటే అక్కడ బీజేపీ అధికారం చేజిక్కించుకోక పోవునా? ఎలాగు ఓడిపోతాం కదా అనీ చంద్రబాబు లాజిక్ లేకుండా మాట్లాడుతున్నారు' అని వైఎస్ జగన్ తెలిపారు. సీఈసీని కలిసిన వారిలో ఆయన వెంట వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్సీ ఉమ్మారెడ్డి వెంకటేశ్వర్లు, పార్లమెంటరీ పార్టీ నేత విజయసాయిరెడ్డి, ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, ప్రత్యేక హోదా కోసం ఎంపీ పదవికి రాజీనామా చేసిన మేకపాటి రాజమోహన్ రెడ్డి, వైవీ సుబ్బారెడ్డి, మిథున్ రెడ్డి, వరప్రసాద్‌లతో పాటు ఎమ్మెల్యే బుగ్గన రాజేంద్ర ప్రసాద్ పార్టీ సీనియర్ నేతలు ఉన్నారు.

## 19న జరగబోవు విశ్వరూప మహాసభకు భారీగా తరలిరండి




**కోస్తాఎన్‌కౌంటర్, అమలాపురం :** అమరావదిలో ఈనెల 19న జరుగు మాదిగల విశ్వరూప మహాసభకు జిల్లా వ్యాప్తంగా మాదిగయువకులు తరలిరావాలని జిల్లా దండోరా యువసేన అధ్యక్షులు మల్లిపూడి శివకుమార్ పిలుపునిచ్చారు. సోమవారం శివకుమార్ అధ్యక్షత చేపట్టిన సైకిల్‌యాత్ర అమలాపురం చేరుకుంది. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా మాదిగలు లేరని అసత్య మాటలు నమ్ముతున్న రాజకీయ పార్టీలను తగిన గుణపాఠం చెప్పడానికి ప్రజానీకం సిద్ధంగాఉందని, ప్రతీ నియోజకవర్గంనుంచి 10వేలు నుంచి 25వేల వరకూ ఓటింగ్ ఉందని, గతంలో చంద్రబాబునాయుడు తాను పెద్ద మాదిగనై వర్గీకరణ చేస్తానని మాదిగ డప్పు కొట్టి, చెప్పులు కుట్టి ప్రగల్భాలు పలికారని అన్నారు. అదే విధంగా వైఎస్ జగన్మోహన్‌రెడ్డి వర్గీకరణ, మాదిగ ఉప కులాల కోసం విశిష్టమైన హామీ లేకపోవడం, జనసేన అధ్యక్షులు పవన్‌కళ్యాణ్ వర్గీకరణ పట్ల స్పష్టమైన వైఖరి తెలపకపోవడం వల్ల మూడు పార్టీల్లోనూ వర్గీకరణ మీద ఏ పార్టీ అయితే స్పష్టమైన హామీ ఇస్తుందో ఆ రాజకీయ పార్టీకు మాదిగల మద్దతు ఉంటుందని అన్నారు. జిల్లాలో అన్ని రాజకీయ పార్టీలు మాదిగ సామాజిక వర్గానికి ఒక పార్లమెంటు, ఒక అసెంబ్లీ టిక్కెట్ కేటాయించి మాదిగలకు రాజకీయ ప్రాధాన్యత కల్పించాలనికోరారు. ఈ సైకిల్ యాత్ర అమలాపురం నుంచి అయినవిల్లి మీదుగా సాగింది.ఈ యాత్రలో కాకిలేటి అశీర్వాదం, జిల్లా నాయకులు మల్ల వరపు సత్తిబాబుమాదిగ, యార్లగడ్డ సత్తిబాబుమాదిగ, కోనసీమ యువసేన నాయకులు గంపల ప్రశాంతమాదిగ, గంపల వినయ్, యువసేన జిల్లా ఇన్‌ఛార్జి మిరియాల అశోక్‌కుమార్ మాదిగ, గంపల సురేష్, గంపల గోవింద్, మందపల్లి గోవిందరాజు తదితరులు పాల్గొన్నారు.

## అంకంపాలెంలో చిరుత కలకలం

- ముగ్గురిపై దాడి.. రంగంలోకి అటవీశాఖ అధికారులు







**కోస్తాఎన్‌కౌంటర్, ఆత్రేయపురం :** మండలంలోని అంకంపాలెం గ్రామంలో చిరుత సంచారం కలకలం రేపింది. సోమవారం అటవీప్రాంతాల్లోంచి వచ్చిన ఒక చిరుత స్థానిక నివాసాల్లోకి ప్రవేశించింది. దీంతో ప్రజలు తీవ్ర భయాందోళనలతో తలుపులు వేసుకుని ఇళ్ళకే పరిమితమయ్యారు. ముగ్గురు వ్యక్తులపై ఈ చిరుత దాడికి పాల్పడడంతో వారు గాయాలపాలయ్యారు. వీరిలో ఒక రైతు కూడా ఉన్నారు. గ్రామంలోని ప్రజలంతా చిరుతను పట్టుకునేందుకు ప్రయత్నించడంతో అది సమీపంలోని పొలాలల్లోకి ప్రవేశించి అక్కడి కొబ్బరి చెట్టుపైకి ఎక్కి కూర్చుంది. ఈ విషయాన్ని అటవీశాఖ అధికారులకు కొందరు గ్రామస్తులు సమాచారం అందించారు. దీంతో రంగంలోకి దిగిన అటవీ శాఖాధికారులు చిరుతను బంధించేందుకు అవసరమైన ఏర్పాట్లు చేస్తున్నారు. చిరుత కలకలం గ్రామంలో తీవ్ర భయాందోనలతో పాటు సంచలనం రేకెత్తించింది.







# పడకేసిన పారిశుద్ధ్యం



ఒకొక్క కాలనిలో వారానికి రెండుసార్లు దోమలు నివారణ మందు పిచికారీ చేయాల్సి ఉండగా కనీసం నెలకు ఒకసారైనా చెయ్యడం లేదు దీంతో దోమలు సెర విహారం చేస్తున్నాయని స్థానికులు వాపోతున్నారు సాయంత్రం రాత్రి వెళ్లాలో వీటి బాధ తాళ్ళలేక పోతున్నామని ఆవేదన వ్యక్తంచేస్తున్నారు చిన్నారులు వృద్ధులు లే కాక సాధారణ ప్రజలు మలేరియా టైపాడ్ వ్యాధులకు గురి అవుతున్నారని ఆందోళన చెందుతున్నారు.

### పట్టించుకోని అధికారులు ప్రజాప్రతినిధులు

దోమల బెడద తో తాము ఇబ్బందులు ఎదుర్కొంటున్నా అధికారులు గాని ప్రజా ప్రతినిధులు గాని తమ కాలనీ బస్తీల వైపు కన్నెత్తి చూడడం లేదని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు ఓట్ల పండుగ వచ్చిన్నపుడే మాత్రేమే కనిపించే నాయకులు సాధారణ రోజుల్లో తమను విస్మరిస్తున్నరాని సమస్యలను పట్టించుకోవడం లేదని పేర్కొంటున్నారు అధికారులకు ఈ విషయం ఎన్ని సార్లు విన్నవించిన ఫలితం శున్యమని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు ఇప్పటికేన పారిశుద్ధ్య సమస్యతో పాటు దోమల నివారణకు చర్యలు తీసుకోవాలని కోరుకుంటున్నారు

## సర్కార్ పాఠశాలలకు రక్షణ కరవు

మూడు ఎలిమెంటరీ స్కూల్ లకు ప్రహరీ గోడలు లేక విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారు కొన్ని పాఠశాలల్లో సెలవుదినాల్లో క్రికెటర్లకు రాత్రివేళ అసంఘిక కార్యకలాపాలకు నెలవుగా మారుతున్నాయని ఆరోపణలు ఉన్నాయి కొన్ని గ్రామాల్లో కొన్ని పాఠశాలలలో జూదం జరుగుతుంది ఇవన్నీ తెలిసినా అధికారులు మాత్రం ఎటువంటి రక్షణ చర్యలు చేపట్టడం లేదు కనీసం నిధులు రాబట్టే మార్గాలను అటు అధికారులు ఇటు రాజకీయ నాయకులు ఏ మాత్రం పట్టించుకోవడం లేదు గ్రామదర్శిని గ్రామ వికాసం కార్యక్రమాలలో జన్మభూమిలో ప్రహరీ గోడలకు ఎన్ని అప్లికేషన్ లో పెట్టిన రాజకీయ నాయకులకు ఎన్నిసార్లు చెప్పినా పట్టించుకున్న పాపాన కూడా లేదని గ్రామస్తులు విద్యార్థిని తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు ఇకనైనా అధికారులు స్పందించి రక్షణ లేని సర్కార్ బడులకు రక్షణ గోడలు నిర్మించి రక్షణ కల్పిస్తారని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుకుంటున్నారు.

## సీబీఐ డైరెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించిన శుక్లా

సీబీఐ డైరెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించిన తొలిరోజే పశ్చిమ బెంగాల్ సమస్య సవాల్‌గా మారింది. శారదా కుంభకోణం దర్యాప్తు నేపథ్యంలో కోల్‌కతా కమిషనర్ రాజీవ్ కుమార్‌ను ప్రశ్నించేందుకు సీబీఐ అధికారులు నిన్న ఆయన ఇంటికి వెళ్లగా వారిని పోలీసులు అడ్డుకున్నారు. ఈ నేపథ్యంలోనే సీబీఐ అధికారులను పోలీసులు అదుపులోకి తీసుకొని పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. దీంతో పశ్చిమ బెంగాల్‌లో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. దీనిపై సీబీఐ అధికారులు సుప్రీంకోర్టును ఆశ్రయించారు. దీనికి సంబంధించిన విచారణ మంగళవారం జరగనుంది. మరోవైపు కేంద్ర ప్రభుత్వం తీరును నిరసిస్తూ సీఎం మమతాబెనర్జీ చేపట్టిన సత్యాగ్రహ ధర్నా కొనసాగుతోంది.

## జీతాలతో సర్కారీ చెలగాటం

జిల్లా కార్యదర్శి పి రవికుమార్ ఆధ్వర్యంలో డిమాండ్ చేసారు. అయినప్పటికీ ప్రభుత్వ విధానంలో మార్పు రాలేదు. ట్రామా కేర్ ఉద్యోగులకు ఇంత వరకు జీతాలు చెల్లించకపోవడం దారుణమని పేర్కొంటున్నారు. మిగిలిన ప్రభుత్వ ఉద్యోగులకు మాదిరిగానే ప్రతీ నెల 1వతేదీనే జీతాలు చెల్లించాలని డిమాండ్ చేస్తున్నారు.

**చిన్నచూపు**

ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం డ్వాక్రా మహిళలకు రూ. 10వేలు, స్మార్ట్ ఫోన్‌లు అందిస్తామని సిఎం చంద్రబాబు ప్రకటించారు. ప్రభుత్వ పథకాలు అమలు చేయాలంటే ప్రభుత్వ యంత్రాంగం అంతా అంకిత భావంతో పని చేస్తేనే ఆయా ప్రభుత్వాల పథకాలు పూర్తి స్థాయిలో ప్రజలకు చేరతాయి. ప్రభుత్వాలకు మంచి పేరు వస్తుంది. ప్రభుత్వం డ్వాక్రా మహిళలకు పెద్దపీట వేసి వారికి సొమ్ములు చేరవేసే పనిలో పడి మిగిలిన ప్రభుత్వ ఉద్యోగులను గాలికి వదిలేసినట్లు విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. పోలీసు, రెవెన్యూ, ప్రభుత్వంలోని పలు శాఖల పరిధిలో పని చేసే ఉద్యోగులకు సకాలంలో జీతాలు అందట్లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వ ఉద్యోగులకు జీతాలు ఇవ్వకుండా..సంక్షేమ పథకాల ముసుగులో రాజకీయ లబ్ధికోసం సర్కారీ నిధులను దారి మళ్ళిస్తున్నారన్న విమర్శలు వెల్లువెత్తున్నాయి. ఖజానాలో నిధులు నిండుకుంటున్నాయన్న ప్రచారం కూడా సాగుతోంది. ప్రభుత్వం ఇప్పటికైనా ఉద్యోగులకు సకాలంలో జీతాలు చెల్లించాలని ఉద్యోగులు కోరుతున్నారు.

## గులికల మందు తాగిన రైతు మృతి

**కోస్తా ఎన్‌కౌంటర్, రావులపాలెం :** ప్రభుత్వం రైతుల పక్షపాతిగా చెప్పుకుంటున్న రైతులకు ప్రయోజనం మాత్రం శూన్యం అనే సంఘటనలు ఇంకా వెలుగుచూస్తూనే ఉన్నాయి. జనవరి నెల 24వ తేదీన ఈతకోట గ్రామానికి చెందిన పొనుగుపాటి ఎల్లయ్య అనే రైతు వ్యవసాయంలో తీవ్ర నష్టం రావడంతో అప్పులు తీర్చలేక మానసికంగా కృంగి తన పొలంలో గులికల మందు తాగి ఆత్మహత్య ప్రయత్నం చేశాడు. వైద్యం కొరకు కొత్తపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా మెరుగైన వైద్యం కొరకు రాజమండ్రి నవీన్ హాస్పిటల్లో చేర్పించారు అయితే ఆరోగ్య పరిస్థితి విషమించటంతో రాజమండ్రి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా ఆదివారం ఉదయం చనిపోయినట్లు ప్రభుత్వ ఆసుపత్రి వైద్యులు ధ్రువీకరించి అతని బంధువులకు సమాచారం ఇచ్చారు అతని కుటుంబాన్ని ఆదుకోవాలని న్యాయం చేయాలని అతని బంధువు పి.ఎస్ ప్రకాష్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ సిహెచ్ విద్యాసాగర్ తెలిపారు.

## విజ్ఞానదాయకంగా ఆదిత్యలో గెస్ట్ లెక్చర్




**కోస్తాఎన్‌కౌంటర్, గండేపల్లి :** గండేపల్లి మండలం సూరంపాలెం ఆదిత్య విద్యాప్రాంగణం లో గల ఆదిత్య ఇంజనీరింగ్ కళాళాశాల లో "సూపర్ కండక్టర్ మెటీరియల్స్ అప్లికేషన్స్ టు ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్" అనే అంశం పై ఐ.ఐ.టి కరఖ్ పూర్ నందు క్రయోజనిక్ ఇంజనీరింగ్ సెంటర్ అధిపతిగా పనిచేయుచున్న ప్రొఫెసర్ ఊటుకూరు వాసుదేవరావు విచ్చేసి ఒకరోజు అతిథిప్రసంగం ఇచ్చారని కళాశాల ప్రిన్సిపాల్ డా. ఎమ్.శ్రీనివాసరెడ్డి తెలిపారు. భారతదేశంలో సూపర్ కండక్టర్ పరిశోధనలో శ్రీ వాసుదేవరావు నిష్ణాతులు, వివిధ ప్రభుత్వ ప్రయివేట్ సంస్థలకు ఆయన పరిశోధనల ద్వారా సహకారం అందిస్తున్నారు. ఆయన మాట్లాడుతూ భారతదేశాన్ని అభివృద్ధి చెందిన దేశాల సరసన చేర్చడానికి సూపర్ కండక్టింగ్ మెటీరియల్ పై మరిన్ని పరిశోధనలు జరగాలని వాసుదేవరావు అన్నారు. ఇంటర్ డిసి ప్లినరీ రీసర్చ్ ప్రాముఖ్యతను వివరించారు. ఈ కార్యక్రమంలో ఆదిత్య విద్యా సంస్థలకు చెందిన ట్రిపుల్ ఇ (ఇ.ఇ.ఇ), మెకానికల్ ఇంజనీరింగ్ విభాగాధిపతులు, డైరెక్టర్ రీసర్చ్ డా. కె.వి.శ్రీరామచంద్రమూర్తి పాల్గొన్నరు.

## చెక్కులు, పింఛన్లు పంపిణీ



**కోస్తా ఎన్ కౌంటర్, పి.గన్నవరం :** పసుపు కుంకుమ పథకంలో బాగంగా పి.గన్నవరం నియోజకవర్గం ముంగండ గ్రామంలొ లబ్ధిదారులకు పించనులు మహిళలకు 10000 రూపాయల చెక్కులను ఎమ్మెల్యే పులపర్తి నారాయణ మూర్తి సోమవారం పంపిణీ చేశారు . ఈ కార్యక్రమంలో రాష్ట్ర జలవనరుల చైర్మన్ నామన రాంబాబు ఎం.పి.పి లక్ష్మీ గౌరి పెద్దిరాజు, మండల పార్టీ ప్రెసిడెంట్ ముచ్చర్ల సాయి సత్యనారాయన, మాజీ సర్పంచ్ నేలపూడి చిట్టికుమారి ఎంపీటీసీలు పెచెట్టి దుర్గమ్మ పిండి వర్ధరాజులు కార్యకర్తలు, నాయకులు, పెద్దలు సంబంధింత అధికారులుపాల్గొన్నారు.

## లబ్ధిదారులకు పింఛన్లు పంపిణీ



**కోస్తా ఎన్ కౌంటర్, మామిడికుదురు :** పి.గన్నవరం నియోజకవర్గం మామిడికుదురు మండలం మొగలి కుదురు, పెదపట్నం గ్రామాలలో లబ్ధిదారులకు పింఛన్లు, డ్వాక్రా మహిళలకు 10000 రూపాయల చెక్కులను ఎమ్మెల్యే పులపర్తి నారాయణ మూర్తి సోమవారం పంపిణీ చేశారు . ఎం.పి.పి మద్దాల సావిత్రి కృష్ణ మూర్తి. జెడ్.పి టి.సి విత్తనాల మణి క్యాలరావు, మండల పార్టీ ప్రెసిడెంట్ సుధా వెంకట స్వామి నాయుడు, దొంగా వెంకట రమణ సత్యనారాయణ, కొండా జగదీష్ గ్రామ శాఖలు, కార్యకర్తలు, నాయకులు, పెద్దలు సంబం ధింత అధికారులు పాల్గొన్నారు.

## నగర శెట్టి బలిజసంఘం అధ్యక్షునిగా దంగేటి



**కోస్తాఎన్‌కౌంటర్, రాజమహేంద్ర వరం :** ఉభయ రాష్ట్రాల శెట్టిబలిజ సంఘం కన్వీనర్ రాష్ట్ర శెట్టిబలిజ సంఘం అధ్యక్షులు కుడుపూడి సూర్యనారా యణరావు ఆదేశాల మేరకు రాజమండ్రి నగర శెట్టిబలిజ సంఘం అధ్య క్షునిగా దంగేటి వీరబాబును నియా మకం చేస్తూ తూర్పుగోదావరి జిల్లా శెట్టిబలిజ సంఘం ప్రధాన కార్యదర్శి వాసంశెట్టి గంగాధరరావు నియామక ఉత్తర్వులు అందచేశారు. రాజమహేంద్రవరం శెట్టిబలిజసంఘం పూర్తి కమిటీని త్వరలో ఒక సమావేశం ఏర్పాటుచేసి నియమిస్తామని శెట్టిబలిజ కార్పొరేషన్‌కు నేడు జరుగు తున్న ఓట్‌ఆన్‌కౌంట్ బడ్జెట్‌లో 2వేలకోట్లు కార్పొరేషన్‌కు కేటా యించమని ముఖ్యమంత్రిని కోరుతున్నామని శెట్టిబలిజలకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటుచేయమని కోరతామన్నారు. కార్పొరేషన్ కేటాయించినందుకు ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు సంఘం తరుపున తెలియచేశారు.

## దాతల సహకారంతో వృద్ధులకు అల్పాహారం పంపిణీ



**కోస్తా ఎన్ కౌంటర్, ఆకివీడు :** ఆకివీడు పరిసర ప్రాంతాల్లో దాతల సహకారం మరువ లేని దని ఆకివీడు లయన్స్ క్లబ్ ఆఫ్ అభయ అధ్యక్షులు పూడిగ శ్రీను అన్నారు. సోమవారం ఉదయం ఆకివీడు రెట్టన్ మిల్లర్స్ భవనంలో ప్రభుత్వ పెన్షన్లు తీసుకునే వృద్ధులకు వితంతువులకు ఆకివీడు కరూర్ వైశ్య బ్యాంక్ మేనేజర్ ఎవి శెట్టి నవీన్ కుమార్, కుమారుడు ఎవి శెట్టి సూర్య సాయి సూర్య శ్రేయ న్స్ పుట్టిన రోజు సందర్భంగా సుమారు నాలుగు వందల మంది పేదలకు అల్పాహారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఉడిగ శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రభుత్వ పెన్షన్ తీసుకునే వృద్ధులకు క్లబ్ ఆధ్వర్యంలో, దాతల సహకారంతో అల్పాహారం పంపిణీ చేస్తున్నామన్నారు. ఈ రోజు దాత నవీన్ కుమార్‌కు కృతజ్ఞతలు తెలిపారు. సాయి సూర్య శ్రేయన్స్ నానమ్మ, తాతయ్యలు మాట్లాడుతూ ఈ రోజు తమ మనవడి పుట్టినరోజు వేడుకలు పేద ప్రజల మధ్య జరుపుకోవటం ఆనందంగా ఉంది అన్నారు. కార్య క్రమంలో గంధం ఉమా తదితరులు పాల్గొన్నారు.

# పేదల అభివృద్ధే చంద్రబాబు లక్ష్యం

**పోలవరం ఎమ్మెల్యే మొడియం శ్రీనివాసరావు**



**కోస్తాఎన్‌కౌంటర్, పోలవరం :** పేదల బడుగుబాలహీన వర్గాల అభివృద్ధే లక్ష్యంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పనిచేస్తున్నారని పోలవరం ఎమ్మెల్యే మొడియం శ్రీనివాసరావు పేర్కొన్నారు. సోమవారం స్థానిక హైస్కూలు ఆవరణలో టీడీపీ మండల అధ్యక్షుడు పాపోలు రత్తయ్య ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన డ్వాక్రా మహిళల కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏ రాష్ట్రంలో ముఖ్యమంత్రి చెయ్యని అభివృద్ధి ఏపీ కి చంద్రబాబు నాయుడు చేస్తున్నారని ఆయన తెలిపారు ప్రత్యేక హెూదా కోసం నిరంతరం చంద్రబాబు పోరాటం చేస్తున్న ప్రతి పక్షాలు టీడీపీ పై బురద జల్లుతున్నాయనరు పోలవరం పూర్తి చేసి ఏపీ ని కరువరహిత రాష్ట్రం తీర్చిదిద్దుతామని ముఖ్యమంత్రి చంద్రబాబు పనిచేస్తున్నారన్నారు కాంగ్రెస్ ప్రభుత్వం కేవలం 200 రూపాయలు పింఛన్ గా ఇచ్చి చేతులు దులుపుకొందని చంద్రబాబు మాత్రం వృద్ధాప్య పింఛన్ 2000 వికలాంగులకు 3000 ఫించన్ అందించిన ఘనత టీడీపీదేన్నారు ఈ సందర్భంగా మహిళా డ్వాక్రా మహిళలకు 10.000 రూపాయల పసుపు కుంకుమ చెక్కులను మరియు వికలాంగులుకు ఎన్టీఆర్ భరోసా పింఛన్ అందచేశారు ఈ కార్యక్రమంలో జెడ్పీటిసి కుంజం సుభాషిణి ఎంపిపి పైల అరుణకుమారి ఏఎంసీ వైఎస్ చైర్మన్ కుంచె దొరబాబు ఎండిఓ నిర్మల జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కరరెడ్డిపై దాడి అమానుషం

**- పసుపు కుంకుమ సొమ్ము తెలుగుదేశం పార్టీ సొత్తుకాదు - వైఎస్సార్సీపీ జిల్లా అధికార ప్రతినిధి సబ్బెళ్ళ కృష్ణారెడ్డి**



**కోస్తాఎన్‌కౌంటర్, బిక్కవోలు :** వైఎస్సార్సీపీ రాష్ట్ర సేవాదళ్ విభాగం అధ్యక్షుడు చంద్రగిరి శాసనసభ్యుడు చెవిరెడ్డి భాస్కర రెడ్డి పై తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు దాడి చేయడం అమానుషం అని ప్రజాస్వామ్యం విరుద్ధం అని తూర్పుగోదావరి జిల్లా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి సబ్బెళ్ళ కృష్ణారెడ్డి ఖండించారు అనపర్తిలో నేడు విలేకరులతో మాట్లాడుతూ మహిళలకు అందిస్తున్న పసుపు కుంకుమ సొమ్ము తెలుగుదేశం పార్టీ సొత్తు గాని ఏ మంత్రి , ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సొంత సొమ్ము కానీ కాదని చంద్రగిరి శాసనసభ్యుడిగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఖజానా నుంచి ఖర్చుపెడుతున్న ప్రజలందరూ సొమ్ము అని, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తరఫున నిర్వహిస్తున్న కార్యక్రమం అని అటువంటి అధికారిక కార్యక్రమం చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి సొంత నియోజకవర్గం చంద్రగిరి పరిధిలో జరుగుతుంటే స్థానిక శాసన సభ్యుడిగా అతను కార్యక్రమానికి హాజరు కావడం తప్పు ఏముందని, కార్యక్రమానికి హాజరైన శాసనసభ్యుడు భాస్కర రెడ్డి పై తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు దాడి చేయడం అమానుషమని అప్రజాస్వామికం అని భాస్కర్ రెడ్డి పై జరిగిన దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామని కృష్ణా రెడ్డి అన్నారు, తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో రాష్ట్రంలో శాంతిభద్రతలు నశిస్తున్నాయి రాజ్యాంగ సిద్ధాంతాలకు విలువలు లేకుండా పోయాయని శాసన సభ్యులను గౌరవించే సంస్కృతి సాక్షాత్తూ ముఖ్యమంత్రి కే లేదని అటువంటిది ఆ పార్టీ కార్యకర్తలకు ఆ సంస్కృతి ఎక్కడినుంచి వస్తుందని,ఆంధ్రప్రదేశ్ దురదృష్టవశాత్తు ప్రజాస్వామ్యం ప్రజాస్వామ్య విలువలు అంటే తెలియని వ్యక్తులు పరిపాలనలో ఉన్నారని ఇది సిగ్గుచేటని ,భాస్కర రెడ్డి పై దాడిని ప్రజాస్వామ్యవాదులు ఖండించాలని అన్నారు, దాడికి పాల్పడిన వారిపై వెంటనే కేసులు నమోదు చేయాలి అని కృష్ణారెడ్డి డిమాండ్ చేశారు

# ప్రజాకాంక్షకు అనుగుణంగా టిడిపి పాలన : ఎమ్మెల్యే గోరంట్ల






**కోస్తాఎన్‌కౌంటర్, కడియం :** ప్రజా ఆకాంక్షకు అనుగుణంగా తెలుగు దేశం ప్రభుత్వం పాలన ఎమ్మెల్యే రాష్ట్రంలో ప్రజాకాంక్షకు అనుగుణంగా తెలుగుదేశం ప్రభుత్వ పాలన సాధిస్తుందని గ్రామీణ ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి తెలిపారు ఆదివారం సాయంత్రం తెలుగుదేశం మండల అధ్యక్షుడు మార్గాన్ని లక్ష్మీ సత్యనారాయణతో కలిసి మండలంలోని పలు గ్రామాల్లో అభివృద్ధి పనులకు ఆయన శ్రీకారం చుట్టారు బుర్రిలంక బిసి కడియపులంక ఎస్సీ కాలనీలో సుమారు 35 లక్షలతో నిధులతో నిర్మించనున్న సామాజిక భవనాలకు శంకుస్థాపనలు చేశారు ఈ సందర్భంగా మండలంలోని రహదారుల అభివృద్ధి తెలుగుదేశం ప్రభుత్వం హయాంలోనే జరిగిందన్నారు నర్సరీలకు ఉచిత విద్యుత్తు సుమారు రూ 3. 72 కోట్ల బకాయిల మాఫీ చేసిన ఘనత తెలుగుదేశం ప్రభుత్వానిదే అన్నారు నర్సరీలోని పరోక్షంగా సుమారు 50 వేల మంది పని చేస్తున్న తరుణంలో వారికి భోజన సదుపాయం కోసం 32 లక్షలతో అన్నా క్యాంటీన్ ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు అనంతరం దాని నిర్మాణానికి శంకుస్థాపన చేశారు గ్రామాన్ని పర్యాటకంగా ప్రగతి సాధించేందుకు 3.50 కోట్లతో ఎకో టూరిజం పార్కు నిర్మాణానికి ప్రభుత్వం నిధులు మంజూరు చేసిందన్నారు కాటేజీలు మరుగుదొడ్లను ఏర్పాటు చేసి విదేశీ పర్యాటకులు బస చేసే విధంగా అభివృద్ధి చేయాలని ఆయన రైతులకు సూచించారు స్థానికంగా ఉన్న చెరువును అభివృద్ధి చేసేందుకు 20 లక్షల రూపాయల నిధులు మంజూరు చేసామన్నారు కార్యక్రమంలో భాగంగా యాదవ సంఘం నేతలు ఎమ్మెల్యే గోరంట్ల మార్గాన్ని మేక పిల్లల తో సత్కరించారు యువజన సంఘ సభ్యులు సేలం గోపాలం పడాల వీరన్న బోడపాటి గోపి గోకుల నర్సరీ మూర్తి నూనె వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# దుళ్ళలో భారీ అగ్నిప్రమాదం

**- తాటాకిల్లు దగ్ధం**





**కోస్తాఎన్‌కౌంటర్, కడియం :** మండలంలోని దుళ్ళ గ్రామంలోఎర్ర కాలనీలో ఆదివారం సాయంత్రం తాటాకు ఇల్లు అగ్నికి ఆహుతయ్యింది ఈ ప్రమాదంలో అనకాపల్లి రమణ దువ్వా రపు నాగలక్ష్మి కట్టుబట్టలతో నిరాశ్రయులయ్యారు కూలి నాలి చేసుకుంటూ నిర్మించుకున్న ఇల్లు అగ్నిప్రమాదంలో కావడంతో వారు కన్నీరుమున్నీరుగా విలపించారు స్థానిక అగ్ని మాపక కేంద్రానికి సమాచారం అందించిన వారు స్పందించలేదని తెలిపారు మాజీ సర్పంచ్ గుర్రపు సత్యనారాయణ బాధిత కుటుంబాలను పరామర్శించారు ప్రభుత్వం ద్వారా కావాల్సిన వారికి చేకూర్చే విధంగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

## క్యాన్సర్ అవగాహనా ర్యాలీ



**కోస్తాఎన్‌కౌంటర్, రాజమహేంద్రవరం :** ప్రపంచ క్యాన్సర్ నివారణ దినోత్సవం సందర్భంగా సోమవారం ది పీఎంపీ అసోసియేషన్ రాజమహేంద్రవరం మరియు సత్యం గ్రూప్ ఆఫ్ నర్సింగ్ ఇనిస్టిట్యూషన్స్ ఆధ్వర్యంలో క్యాన్సర్ అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీని పీఎంపీ రాష్ట్ర కోశాధికారి తోరాటి ప్రభాకరరావు ప్రారంభించారు. మండల అధ్యక్షులు రహమాన్ ఖాన్ అధ్యక్షతన కొత్తపేట సత్యం గ్రూప్ ఆఫ్ నర్సింగ్ఇన్స్టిట్యూషన్స్ నుండి మెయిన్ రోడ్డు మీదుగా పోలీసు స్టేషన్ వరకూ క్యాన్సర్ నిర్మూలనకు అవగాహన కల్పిస్తూ ర్యాలీ నిర్వహించారు. అనంతరం పోలీసు స్టేషన్ వద్ద మానవహారం చేసారు. ఈ ర్యాలీ లో సత్యం నర్సింగ్ కాలేజీ ప్రిన్సిపాల్ ప్రభాకరరావు, జిల్లా కార్యదర్శి బళ్ళా శ్రీనివాసరావు, మండల కార్యదర్శి మట్టా రమేష్,కోశాధికారి ప్రసాద్ బాబు, సుంకర శ్రీనివాస్, ఎస్ లక్ష్మీ నారాయణ, జె సుబ్బారావు, కె.సత్యం, శివాజీ, బాబ్జీ, ఐ. నరసింహరావు, అర్జునరావు, దుర్గారావు తదితరులు పాల్గొన్నారు.

## 30వ డివిజన్‌లో 'పసుపు కుంకుమ'



**కోస్తాఎన్‌కౌంటర్, రాజమహేంద్రవరం సిటీ :** స్థానిక 30వ డివిజన్ సోమాలమ్మ గుడివద్ద బీసీ నాయకులు రెడ్డి రాజు, తెలుగుదేశం పార్టీ నగర ప్రధాన కార్యదర్శి రెడ్డి మణేశ్వరరావు (రెడ్డిమణి), ఆధ్వర్యంలో పసుపుకుంకుమ కార్యక్రమం జరిగింది. రాష్ట్ర ప్రజల సంక్షేమం కోసం చంద్రబాబునాయుడు రావాల్సి అవసరం ఉందని గుడాచైర్మన్‌గన్నికృష్ణ అన్నారు. పసుపుకుంకుమ పథకం ద్వారా 87 స్వయం సహాయక సంఘాల మహిళలకు రూ.10వేలు చొప్పున డ్వాక్రా సంఘాల మహిళలకు చెక్కులను గుడాచైర్మన్ గన్నికృష్ణ, ఎమ్మెల్సీ ఆదిరెడ్డి అప్పారావు, మేయర్ పంతం రజనీశేషసాయి, డిప్యూటీ మేయర్ వాసిరెడ్డి రాంబాబు చేతుల మీదుగా పంపిణీచేశారు. కార్యక్రమంలో యువనాయకులు ఆదిరెడ్డి వాసు, శ్యాప్ డైరెక్టర్ యర్రా వేణుగోపాలరాయుడు, ఎస్సీ కార్పొరేషన్ డైరెక్టర్ కాశి నవీన్‌కుమార్, కురగంటి సతీష్, కార్పొరేటర్ కురగంటి ఈశ్వరి తదితరులు పాల్గొన్నారు. అనంతరం మహిళా సంఘాల నాయకులు చంద్రబాబు నాయుడు ఫ్లెక్సికి పాలాభిషేకం చేశారు. మళ్ళీ మళ్ళీ చంద్రబాబు నాయడు రావాలని నినాదాలు చేశారు.

## ప్రతి పేదవానికి ఇల్లు నిర్మించి తీరుతాం : ఎమ్మెల్సీ ఆదిరెడ్డి



**కోస్తాఎన్‌కౌంటర్, రాజమహేంద్రవరం :** ప్రతి పేదమహిళ స్వశక్తితో ఎదగాలని దీనికి ప్రభుత్వం అండగా ఉంటుందని శాసన మండలి సభ్యులు ఆదిరెడ్డి అప్పారావు అన్నారు. సోమవారం నగరంలో 31వ వార్డు అన్నపూర్ణమ్మ పేట నేషనల్ సీనియర్ బేసిక్ స్కూల్ ప్రాంగణంలో మహిళా సంఘాలకు పసుపు-కుంకుమ కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ ప్రతి మహిళా ఆర్ధికంగా ఎదగాలని దీనికి ప్రభుత్వ పరంగా అన్నివిధాల సహకారం అందించటం జరుగుతుందని ఆయన తెలిపారు. డ్వాక్రా సంఘాల మహిళలందరికీ ఉచితంగా 10 వేల రూపాయలు అందించడం జరుగుతుందని అన్నారు. సిటీ నియోజకవర్గం పరిధిలో 19,200 మంది పింఛన్లు మంజూరు చేసి పంపిణీ చేయటం జరుగుతుందని డిసెంబర్-2018 వరకు ఇచ్చిన 1000 రూపాయలు పంపిణి చేయడం జరిగిదని దానిని 2000 వేలు రూపాయలకు పెంచి నెలలో ఒకటవ తేది నాటికి అందజేయటం జరుగుతుందిని ఆయన అన్నారు.నగరంలో 16 వేలు మంది నుండి ఇల్లు కావాలని దరఖాస్తులు వచ్చాయని వీరికి ఇల్లు నిర్మించేందుకు 100 ఎకరాలు స్థలం సేకరిస్తున్నామని ఆయన తెలిపారు.ఆనంతారం మహిళ గ్రూప్ సభ్యులకు పసుపు-కుంకుమ పథకం ద్వారా చెక్కులు పంపిణి చేసారు. కార్యక్రమంలో 31 వ వార్డు కొర్పొరేటరు శ్రీమతి మద్య.పద్మావతి, ఆదిరెడ్డి వాసు, మాలే.విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# వైసిపి విజయమే ధ్యేయంగా పనిచేయాలి

**కోస్తాఎన్‌కౌంటర్, రాజమహేంద్రవరం కల్చరల్ :** వైఎస్సార్ కాంగ్రెస్‌పార్టీ విజయమే ధ్యేయంగా పార్టీ కార్యకర్తలు, బూత్ కమిటీ కన్వీనర్లు, బూత్ ఏజెంట్లు పనిచేయాలని వైకాపా పార్లమెంటరీ కో-ఆర్డినేటర్ మార్గాని భరత్‌రామ్ పిలుపునిచ్చారు. జాంపేట పార్టీ కార్యాలయంలో పార్టీ నూతన కార్యవర్గ పరిచయ సమావేశం సిటీ కో-ఆర్డినేటర్ రౌతు సూర్యప్రకాశరావు అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా రౌతు మాట్లాడుతూ కమిటీ సభ్యులు పార్టీ సిద్ధాంతాలు, నవరత్నాల పథకాలపై విస్తృతంగా ప్రచారం చేయాలన్నారు. పార్లమెంటరీ కో-ఆర్డినేటర్ మార్గాని భరత్‌రామ్ మాట్లాడుతూ ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో టిడిపి ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టాలని సూచించారు. సమావేశంలో నగర అధ్యక్షుడు నందెపు శ్రీనివాసస్, ఫ్లోర్ లీడర్ మేడపాటి షర్మిలారెడ్డి, కార్పొరేటర్లు ఈతకోట బాపన సుధారాణి, పిల్లి నిర్మల, మజ్జి నూకరత్నం, బొంత శ్రీహరి, మాజీఫ్లోర్ లీడర్ పోలు విజయలక్ష్మి, వివిధ విభాగాల నాయకులు మార్తి లక్ష్మి, పోలు కిరణ్ మోహన్‌రెడ్డి, మార్తి నాగేశ్వరరావు, నరవ గోపాలకృష్ణ, వాకచర్ల కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

**నూతన కమిటీకి అభినందనలు**

వైఎస్సార్ సిపి నగర ప్రధాన కార్యదర్శుడు సుంకర శ్రీనివాస్, పెంకే సురేష్, లంక సత్యనారాయణ, ముప్పన ప్రభాకర్, కుక్క తాతబ్బాయి, ఎస్.వెంకటరమణ,కురిమిల్లి శ్రీనివాస్, కార్యదర్శులు నీలం గణపతి, టి.దుర్గారావు, పచ్చిగోళ్ళ సురేష్‌కుమార్, సంసాని రామకృష్ణ, ఎ.లక్ష్మి నారాయణ, ముద్దాల రవి శంకర్, ఎస్.కె.ఖాన్, అందనాపల్లి సత్య నారాయణ, ముత్యాల విజయ్‌కుమార్, యరకుల ఉదయ్ భాస్కర్, వలవల దుర్గాప్రసాద్ (చిన్ని), తురపాటి సంతోష్‌కుమార్, సోడసాని సుందర్ సింగ్, ఎం.శ్రీనివాస్, రొక్కం త్రినాథ్, గేడి అన్నపూర్ణరాజు, సంయుక్త కార్యదర్శులు తలూపూరి ప్రసాద్, కొత్తబాలమురళీకృష్ణ, దాసరి



మోహనసాంబశివరావు, పిల్లాసతీష్‌కుమార్, రాంబాబు, పోలాకి శ్రీను, ఎల్.వెంకటబాలకృష్ణ, ఎస్.నగేష్, చంద్రరెడ్డి, పెండె సుభాష్ రెడ్డి, దాడి గౌరిశంకర్రావు, పిల్లి సిరిబాల తదితరులుకు పలువురు పార్టీ నాయకులు పూలమాలలు వేసి అభినందనలు తెలిపారు.

# ఆపదలో ఉన్న వారికి ఆర్ధిక సాయం అందించిన శ్రీ యువసేన

**కోస్తా ఎన్ కౌంటర్, కాకినాడ రూరల్ :** రెండు వారాల క్రితం కాకినాడ జగన్నాధపురం ముగ్గుపేటకు చెందిన ఎ.సత్తిబాబు రోడ్డు ప్రమాదంలో గాయపడగా కుడి చేతికి గాయం అయ్యింది. వృత్తిరీత్యా పెయింటింగ్ పనిచేస్తూ కుటుంబాన్ని పోషిస్తున్నాడు. చేతికి గాయం కావడంతో మెరుగైన వైద్యం చేయించుకోలేక, కుటుంబాన్ని పోషించలేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఇది తెలుసుకున్న శ్రీ యువసేన అధ్యక్షుడు బొల్లం సతీష్ వారి స్నేహితులకు విషయం తెలిపి ఆ కుటుంబానికి ఆర్థిక సాయం అందించాలని స్నేహితులను కోరాడు. వెంటనే స్పందించిన స్నేహితుల ద్వారా వచ్చిన నగదును ఆదివారం రూ. 20 వేల రూపాయలు ఆర్థిక సాయం ఆ



కుటుంబానికి అందించారు. దీంతోపాటు మహేంద్ర మిఠాయి వాలా సంస్థకు సంబంధించిన హేమంత్ నిత్యవసర వస్తువులను బాధితులకు అందజేశారు. అంతేకాకుండా అతని చేయి మెరుగుపడే వరకు నిత్యవసర వస్తువులు అందజేస్తానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా సతీష్ మాట్లాడుతూ సత్తిబాబు మెరుగైన వైద్యం చేయించుకుని త్వరగా కోలుకోవాలని భగవంతున్ని కోరుకుంటున్నాం అన్నారు. అలాగే అడిగిన వెంటనే సహాయం అందించిన సుంకర శ్రీనివాస్, రవి కృష్ణ, రాగిరెడ్డి హనీ, ఎం జె స్వరూప్, షేక్ సూరజ్, గీసాల వీరబాబు, చింటూ విసు, రాం ప్రసాద్, నూకేష్ వర్మ,స్నేహితులకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపాడు.







# సీఎం రుణం తీర్చుకుందాం

## - కోలాహలంగా చెక్కుల పంపిణీ - చంద్రన్నను అత్యధిక మెజార్టీతో గెలిపించండి : ఎమ్మెల్యే









**కోస్తా ఎన్ కౌంటర్, కాకినాడ రూరల్ :** మహిళా సంఘాలను టిడిపి ప్రభుత్వం పసుపు కుంకుమ ద్వారా ఒక్కొక్కరికి ఇస్తున్న పదివేల నగదును తిరిగి కట్టాలని అసత్య ప్రచారాన్ని చేస్తున్న ప్రతిపక్షాల ఆరోపణలను తిప్పి కొట్టాలని రూరల్ ఎమ్మెల్యే పిల్లి అనంతలక్ష్మి పేర్కొన్నారు. సోమవారం కాకినాడ రూరల్ మండలం రేపూరు, కొవ్వాడ, గంగనాపల్లి, వీదిగ, ఇంద్ర పాలెం, స్వామి నగర్, కొవ్వూరు గ్రామాల్లో డ్వాక్రా సంఘాల మహిళలకు పసుపు కుంకుమ 2 కింద చెక్కుల పంపిణీ, లబ్ధిదారులకు ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ కార్యక్రమాన్ని పండుగలా నిర్వహించారు.ప్రతి డ్వాక్రా సభ్యురాలి కి రూ.10 వేలను మూడు విడతల్లో పంపిణీ చేస్తామని చెప్పారు. కొవ్వాడ ,గంగనాపల్లి గ్రామాల్లో చంద్రబాబు నాయుడు చిత్రపటానికి వృద్ధులు డ్వాక్రా మహిళలు పాలాభిషేకం చేశారు. వీదిగలో చంద్రబాబు నాయుడు చిత్రపటానికి పూలా భిషేకం చేశారు. గంగనాపల్లిలో ముమ్మిడి రాజబాబు ఆధ్వర్యంలో ఎమ్మెల్యే దంపతులు సమక్షంలో బుడతల జకారియా (జాక్) వారి సంఘ సభ్యులు టిడిపి పార్టీలోకి చేరారు. ఎమ్మెల్యే పార్టీ కండువాను కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా జాక్ ఎమ్మెల్యే దంపతులను, రాజబాబును గజమాలతో సత్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రతిపక్ష నాయకులు చంద్రబాబు చేస్తున్న అభివృద్ధిని చూడలేక తప్పుడు ప్రచారం చేస్తున్నారని ఆరోపించారు. చంద్రబాబు నాయుడు వెన్నుపోటు రాజకీయం చేసి గద్దెనెక్కడని ప్రతిపక్షాలు ఆరోపిస్తున్నాయి అదంతా అవాస్తవమని, అటువంటి నాయకుడు, నాయకులు ఎవరు టిడిపిలో లేరని ఆయన స్పష్టం చేశారు. అలాగే పసుపు కుంకుమ పథకం కింద ఇస్తున్న చెక్కులు చెల్లవు అని ,ప్రతిపక్ష పార్టీ వారు చేస్తున్న ప్రచారంలో వాస్తవం లేదన్నారు. చెక్కులు తీసుకున్న ప్రతి ఒక్కరు రెండు రోజుల్లో బ్యాంకుల నుంచి నగదు తీసుకోవచ్చు అని చెప్పారు.రాష్ట్రం ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ పేద లను ఆదుకునేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్నారని చెప్పారు.అభివృద్ధే ధ్యేయంగా నిరంతరం కృషి చేస్తున్న చంద్రబాబు మరోసారి ఆశీర్వదించాలని ఆమె విజ్ఞప్తి చేశారు. గత ఎన్నికల్లో ఏవైతే వాగ్దానాలు చేశామో అవన్నీ అమలు చేస్తున్నామని అందుకే మీ ముందు ధైర్యంగా మాట్లాడుతున్నానని ఆమె తెలిపారు. రాష్ట్రంలో 96 లక్షల మహిళలకు పసుపు కుంకుమ కింద 10 వేల కోట్లు అందజేస్తున్నామన్నారు. రాష్ట్రంలో ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని చంద్రబాబు ఆకాంక్షని ఆమె అన్నారు. అనంతరం పింఛన్లు, పసుపు కుంకుమ పథకంలో భాగంగా మహిళలకు చెక్కులు ఆమె అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా టిడిపి ప్రధాన కార్యదర్శి పిల్లి సత్యనారాయణమూర్తి, ఎంపీడీవో సుభాషిని, అగ్రికల్చర్ మార్కెట్ కమిటీ చైర్మన్ కర్రీ వెంకటరాజు, రూరల్ తాసిల్దార్ సుబ్రహ్మణ్యం,మాజీ మండల ఉపాధ్యక్షుడు ముమ్మిడి రాజబాబు,ఎంపీటీసీ పెండెం కృష్ణ, మాజీ సర్పంచి పితాని అప్పన్న, అగ్రికల్చర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ గిసాల శ్రీను, పంచాయతీ కార్యదర్శులు బి గోవిందరాజులు, శివ ప్రసాద్, భాస్కర రావు, డ్వాక్రా సంఘాల అధికారులు, పలువురు టీడీపీ నాయకులు కార్యకర్తలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# జనసేన పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలి

## - కొవ్వాడలో జనసేన జెండా ఆవిష్కరించిన నాయకులు





**కోస్తా ఎన్ కౌంటర్, కాకినాడ రూరల్ :** పవన్ కళ్యాణ్ ఆశయాలను ప్రజల్లోకి తీసుకెళ్లి పార్టీని బలోపేతం చేయాలని రూరల్ మండలం జనసేన పార్టీ నాయకులు పిలుపునిచ్చారు. సోమవారం కాకినాడ రూరల్ మండలం కొవ్వాడ గ్రామంలో ఏర్పాటు చేసిన జనసేన పార్టీ జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో రూరల్ మండలం జనసేన నాయకులు రాష్ట్ర జనబాట కోఆర్డినేటర్ పంతం నానాజీ, కడలి ఈశ్వరి, డాక్టర్ చప్పిడి వెంకటేశ్వరరావు,అనిశెట్టి బుల్లబ్బాయి రెడ్డి, జ్యోతుల వెంకటేశ్వరరావు, మాకినీడి శేషు కుమారి, కాళ్ల లక్ష్మణరావు పెంకే రాధా మనోహర్ రావులు పాల్గొని జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా డాక్టర్ చప్పిడి వెంకటేశ్వరరావు వృద్ధులకు ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించి ముందు లను అందజేశారు. అలాగే రూరల్ జనసేన పార్టీ వీర మహిళా నాయకురాలు కడలి ఈశ్వరి పార్టీ గుర్తు అయిన గాజు గ్లాసు లో టీ పోసి ప్రజలకు అందించి ప్రచారం చేశారు. ఈసందర్భంగా పార్టీ నాయకులు మాట్లాడుతూ రైతులకు అండగా ,యువత భవిష్యత్తును తీర్చిదిద్దేందుకు జనసేన పార్టీని అధికారంలోకి తీసుకు రావాలని వారు పిలుపునిచ్చారు. కొవ్వాడ జనసేన కార్యకర్తలు ఏర్పాటు చేసిన దుప్పట్లను పార్టీ నాయకులు వ ృద్ధులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో పలువురు జనసేన నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



# టిడిపి తీరుపై వైసిపి ధ్వజం

**కోస్తా ఎన్ కౌంటర్, అంబాజీపేట :** కులాల మధ్య చిచ్చుపెడుతూ మళ్లీ తన పదవిని కాపాడుకోవడానికి ఎన్ని జిమ్మిక్కులు చేసినా ప్రజలు నమ్మరని వైఎస్సార్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి మిండగుదటి మోహన్ చంద్రబాబు తీరుపై మండిపడ్డారు .నిన్ను నమ్మం బాబు కార్యక్రమంలో భాగంగా సోమవారం అంబాజీపేట కొర్లపాటివారి పాలెంలో నిర్వహించిన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు ఈ సందర్భంగా మోహన్ మాట్లాడుతూ 40ఏళ్ల రాజకీయ అనుభవం ఉన్న చంద్రబాబునాయుడు 40 సంవత్సరాలున్న వైఎస్ జగన్ ప్రవేశపెట్టిన మేనిఫెస్టోలోని పథకాలను అమలు చేయడం సిగ్గుచేటు అన్నారు . కులానికో కార్పొరేషన్ ఏర్పాటు చేస్తాననడం ప్రజలను మాయ చేయడం, కులాల మధ్య చిచ్చు రేపటం కాదా అని చంద్రబాబును ప్రశ్నించారు. చంద్రబాబు తీరును ప్రజలు గమనిస్తున్నారన్నారు. బాబొస్తే జాబొస్తుందని గత ఎన్నికల్లో నిరుద్యోగులకు ఇచ్చిన హామీని ఏం చేశారన్నారు . తన కొడుకు లోకేష్ కు మాత్రం మంచి జాబు వచ్చిందని రాష్ట్రంలోని నిరుద్యోగులంతా రోడ్డును పడ్డారని దుయ్యబట్టారు . ఈ కార్యక్రమంలో అమలాపురం పార్లమెంటరీ కో ఆర్డినేటర్ చింతా అనురాధ , పి గన్నవరం కో ఆర్డినేటర్ కొండేటి చిట్టిబాబు లు చంద్రబాబు ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టారు . అనంతరం కొర్లపాటివారి పాలెం నుండి వెంకటేశ్వర కాలనీ వరకు బైక్ ర్యాలీ నిర్వహించారు .మండల పార్టీ అధ్యక్షుడు వాసంశెట్టి చినబాబు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఎంపీటీసీలు బూడిద వరలక్ష్మి కోట విజయరాజు నాయకులు పీకే రావు నాగవరపు నాగరాజు మట్టపర్తి రాము కొర్లపాటి కోటబాబు ఎం. ఆనందరావు పేరి శ్రీనివాసరావు మట్టపర్తి మీరాసాహెబ్ శెట్టి మెల్లం ప్రసాద్ దొమ్మేటి వెంకటేశ్వరరావు నీతిపూడి మంగతాయారు సుదా బత్తుల రాము వెన్నపు రాంబాబు పలువురు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# వాకతిప్ప నాగుల చెరువు గ్రామాల్లో పింఛన్ల సందడి



**కోస్తా ఎన్ కౌంటర్, కపిలేశ్వరపురం :** మండల పరిధి వాకతిప్ప నాగుల చెరువు గ్రామాల్లో సోమవారం పసుపు కుంకుమ పింఛన్ల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మండల ప్రత్యేక అధికారి సత్యనారాయణ మాట్లాడుతూ అన్ని వర్గాల ప్రజల సంక్షేమ అభివ ృద్ధి కోరుతూ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను సద్వినియోగం చుకోవాలి అన్నారు. డ్వాక్రా మహిళలకు పసుపు కుంకుమ కింద చెక్కుల తో పాటు పులిహోర పొట్లాలు పంపిణీ చేశారు. ఎంపీడీవో అబ్రహం లింకన్ మాట్లాడుతూ మండలంలో 9082 మందికి పింఛన్లు పంపిణీ చేశామన్నారు. మండలంలోని పసుపు కుంకుమ కింద 16 26 గ్రూప్ లో కి చెందిన 15 758 మంది మహిళలకు చెక్కుల పంపిణీ చేసినట్లు ఏ పీ ఓ సన్ని బాబు తెలిపారు .కార్యక్రమంలో గ్రామ ప్రత్యేక అధికారి కె తాతారావు, మాజీ సర్పంచ్ మేడిశెట్టి నాగ లక్ష్మి, గుత్తుల ఆదిలక్ష్మి ,వాకతిప్ప ప్రాథమిక ఆరోగ్య కేంద్రం అభివ ృద్ధి కమిటీ చైర్మన్ బలుసు శ్రీనివాస్ ,పంచాయతీ కార్యదర్శి శివ చక్రవర్తి తో పాటు అధికసంఖ్యలో డ్వాక్రా మహిళలు పింఛన్ దారులు పాల్గొన్నారు.

# బిసిలను మోసం చేసేందుకే..

# అమలు సాధ్యం కాని హామీలు


## అఖిలపక్షం సమావేశంలో చంద్రబాబుపై మండిపడ్డ నాయకులు



**కోస్తాఎన్‌కౌంటర్, రాజమహేంద్రవరం సిటీ :** బీసీ కులసంఘాల నాయకులతో ప్రస్తుతం ఇచ్చిన హామీలపై అఖిలపక్ష నాయకులతో చర్చావేదిక కార్యక్రమం ఆనం రోటరీ హాల్లో మాజీ ఎమ్మెల్యే , రౌతు సూర్యప్రకాశరావు అధ్యక్షతన జరిగింది. నగర బీసీ సెల్ అధ్యక్షుడు మజ్జి అప్పారావు పర్యవేక్షించారు. వైకాపా రాజమహేంద్రవరం పార్లమెంటరీ నియోజకవర్గ కో-ఆర్డినేటర్ మార్గాని భరత్‌రామ్, బిజెపి నాయకుడు గరిమెళ్ళ చిట్టిబాబు, బిఎస్పీ జిల్లా అధ్యక్షుడు బర్రె కొండబాబు, రాష్ట్రీయప్రజా కాంగ్రెస్ అధ్యక్షుడు మేడా శ్రీనివాస్, లోక్‌సత్తా కన్వీనర్ ఎం.వి.రాజగోపాల్, వైకాపా నగర అధ్యక్షుడు నందెపు శ్రీనివాస్, సిపిఐ నాయకుడు తోకల ప్రసాద్, వైకాపా జిల్లా అధ్యక్షుడు కవురు శ్రీనివాస్, చాంబర్ ఆఫ్ కామర్స్ మాజీ అధ్యక్షులు అశోక్‌కుమార్‌జైన్, చాంబర్ డైరెక్టర్ లక్కోజు వీరభద్రరావు తదితరులు పాల్గొన్నారు. ఈసందర్భంగా వక్తలు మాట్లాడుతూ బీసీలను మోసం చేసేందుకు అమలు చేయలేని హామీలను చంద్రబాబు ప్రకటిస్తున్నారని మండిపడ్డారు. 2014 ఎన్నికలముందు బీసీలకు ఇచ్చిన 110 హామీలను ఈ నాలుగున్నరేళ్ళుగా మర్చిపోయిన చంద్రబాబు ఇప్పుడు మరలా కొత్త హామీలతో వంచన చేయడానికి సిద్ధమవుతున్నారని విమర్శించారు. ఇంతటి మోసపూరిత నాయకుడు ఎప్పుడు చూడలేదన్నారు. అన్నీ కులాలకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేస్తామని ఇచ్చిన హామీ ఏమైందని ప్రశ్నించారు. నోటికి వచ్చిన హామీలు ఇచ్చి ప్రజలను మళ్ళీ మళ్ళీ మోసం చేయవద్దని నాయకులు హితవు పలికారు. ఈ సందర్భంగా పలు తీర్మానాలు చేసి ఏకగ్రీవంగా ఆమోదించారు. 2014 ఎన్నికల ముందు బీసీలకు 100 అసెంబ్లీస్థానాలు ఇస్తామని చెప్పినబాబు ఆ మాట మరిచారన్నారు. ప్రతీ ఏడాది రూ.10వేలకోట్లతో ప్రత్యేక బడ్జెట్ ఏర్పాటుచేస్తామని అమలు చేయలేదన్నారు. నామినేటెడ్ పదవులను కట్టబెట్టలేదన్నారు. మేదరులను ఎస్సీలుగా చేయలేదన్నారు. గాండ్లను బీసీ-బీనుండి ఎస్సీలుగాచేస్తామని చెప్పి వంచించారన్నారు. వర్సిటీ వైస్‌చాన్సలర్ పదవుల్లో బీసీలను నియమించలేదన్నారు. చేతికులవృత్తులవారి నైపుణ్యం పెంచేందుకు మండల కేంద్రాల్లో ఆధునిక అభివృద్ధి కేంద్రాలు ఏర్పాటు చేయలేదన్నారు. చేనేతలకు రూ.వెయ్యికోట్ల ప్రత్యేక నిధి ఏర్పాటు చేయలేదన్నారు.

- పాలకుడిగా, ప్రజా సేవకుడిగా చంద్రబాబు గుర్తుండిపోతారు
- అభివృద్ధితో పాటు ఎన్నికల వాగ్దానాలను నిలబెట్టుకున్నారు
- రాష్ట్రానికి అన్యాయం చేసిన బిజెపిని దుయ్యబట్టకపోవడం జగన్ అవివేకం
- టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి ఇనుకొండ సుబ్రహ్మణ్యం

# చంద్రబాబు అభినవ శ్రీకృష్ణదేవరాయలు



**కోస్తా ఎన్‌కౌంటర్, రాజమహేంద్రవరం సిటీ :** రాష్ట్రం విడిపోయాక ఎన్ని కష్టాలు వచ్చినా అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతూ ముందుకు సాగుతున్న రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు అభినవ శ్రీకృష్ణదేవ రాయలుగా పేర్కొనడంలో తప్పులేదని టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి ఇనుకొండ సుబ్రహ్మణ్యం పేర్కొన్నారు.సోమవారం స్థానిక ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఇనుకొండ సుబ్రహ్మణ్యం మాట్లాడారు. దేశాన్ని పరిపాలించిన వారిలోఅశోకుడు, శ్రీకృష్ణ దేవరాయలు వంటి వారు రోడ్లువేసి, వృక్షాలు నాటి, అభివృద్ధి చేసి చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయారని,అదే విధంగా భవిష్యత్తులో చంద్రబాబు కూడా ప్రజల మనసుల్లో చిరస్థాయిగా నిలిచిపోతారన్నారు. నాలుగున్నరేళ్ళ పాలనలో బాబు ఎన్నో మలుపులను చూసారన్నారు. రాష్ట్రం చీలిపోయి కష్టాల కడలిలో ఉన్నా అభివృద్ధి, సంక్షేమ పథకాలు ఆగలేదన్నారు. పాలకుడిగా, ప్రజాసేవకుడిగా, అనుభవజ్ఞుడిగా పాలన సాగిస్తూ ఎన్నో తాత్కాలిక నిర్మాణాలు, శంకుస్థాపనలు చేపట్టారన్నారు. హైకోర్టును తరలించారని, తక్కువ సమయంలో కోర్టు భవనాన్ని నిర్మించడాన్ని సాక్ష్యాత్తు ప్రధాన న్యాయమూర్తి కూడా బాబుకు అభినందనలు తెలిపారన్నారు.ఇటీవల హైదరాబాదు విడిదికి వచ్చిన రాష్ట్రపతి రామ్ నాథ్ కోవింద్ కూడా రానున్న రోజుల్లో అమరావతికి ప్రత్యేక మైన నగరంగా గుర్తింపు వస్తుందని పేర్కొన్నారని గుర్తు చేసారు. కేంద్ర ప్రభుత్వం సహకరించకపోయినా, తెలంగాణా వారు ఇబ్బంది పెట్టినా పట్టుదలతో అభివృద్ధితో పాటు, ఎన్నికలలో ఇచ్చిన హామీలను కూడా అమలు చేస్తున్నారన్నారు. వెనుకబడిన కులాల అండదండలతోనే టిడిపి ఉందన్నారు. బిసిలకు పెద్దపీట వేస్తూ 90శాతం సబ్సిడీతో ఆదుకున్నారన్నారు. 90లక్షల మంది మహిళలకు రూ. 20వేలు చొప్పున ఇచ్చారన్నారు. రాయలసీమ జిల్లాలకు నీరందించడంతో ఆయా ప్రాంతాల ప్రజలు ఎంతో సంతోషంగా ఉన్నారన్నారు. రాజమండ్రి రూరల్ ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి ఎంతో నిబద్ధత కలిగిన వ్యక్తని, ఆయనతో తనకు 35 సంవత్సరాల స్నేహం ఉందన్నారు. బుచ్చయ్య తండ్రి అనారోగ్యంగా ఉన్న కారణంగా చూసేందుకు తాను నగరానికి వచ్చానన్నారు. ఇటీవల జరిగిన జయహో బిసి విజయవంతమైందని, చంద్రబాబు ఫెడరేషన్లను కార్పొరేషన్లను చేసి అన్ని వర్గాల ప్రజలను ఆదుకుంటున్నారన్నారు. త్వరలో రెల్లి కులస్థులకు కూడా కార్పొరేషన్ ఏర్పాటు చేసేందుకు కృషి చేస్తున్నామని బుచ్చయ్య తెలిపారన్నారు. ప్రతిపక్షాల ఆశలు నెరవేరవని, అధికారం కోసం జగన్ బిజెపితో దోస్తీ చేసినా ఏమి ఫలితం ఉండదన్నారు. రాష్ట్రానికి అన్యాయం చేసిన బిజెపిని దుయ్యపట్టకపోవడం జగన్ అవివేకమన్నారు. ఈ సమావేశంలో చెరుకూరి సత్యనారాయణ, కుదిగొండ అప్పారావు, రామకృష్ణ, వేమగిరి బాబ్జి తదితరులు పాల్గొన్నారు.

Printed, Published and Owned by **Jillella Kaladhara Babu,** Published at D.No. 4-15 Subbaraopeta, Rajahmundry, PIN CODE :533103, East Godavari District, Andhra Pradesh and Printed at Neo Press D.No.6-84, Saibaba Puntha Road, Hukumpet, Rajahmundry, PIN CODE :533103, East Godavari District. Andhra Pradesh. Editor : **Jillella Kaladhara Babu**, RNI No. 74435/2016. Ph. 8919754345. Email : costaencounter@gmail.com. AP POSTAL H/RMY/101/2018-20